# బలగం TV

BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ బుధవారం 16, సెప్టెంబర్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


## కరెంట్ కోతలపై రైతన్న కన్నెర్ర



వివరాలు 2లో..

## 22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి..



- కేవలం 'సారీ'తో సరిపెట్టిన రెవెన్యూ మంత్రి : కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. 30 శాతం కమీషన్ల కోసం చిల్లర ప్రయత్నాలు మానుకోవాలి. బేషరతుగా క్షమాపణ చెప్పి కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లను జాబితా నుంచి తొలగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్లిన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ధరణి రక్షణ కవచం.. ఇప్పుడు 'భూభారతి కాదు.. భూ హారతి' అసైన్డ్ భూములపై ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ, ఎస్టీలకు యాజమాన్య హక్కులు కల్పించాలన్నారు. ప్రభుత్వం చేసిన తప్పులకు ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు. రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది.. అన్ని అక్రమాలు వెలుగులోకి తెస్తాం. 22ఏ కింద లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి దోపిడీకి పాల్పడుతున్నారని, 30 శాతం కమిషన్ల కోసం చేస్తున్న చిల్లర ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 22ఏ అంశంపై అసెంబ్లీలో ప్రభుత్వం సరైన సమాధానం ఇస్తుందని ఆశించామని, అయితే రెవెన్యూ మంత్రి కేవలం 'సారీ'తో సరిపెట్టారని కేటీఆర్ అన్నారు. 'తప్పు చేసింది అధికారులు కాదు.. ప్రభుత్వమే. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా అధికారులపై నెపం నెట్టడం సరికాదు' అని అన్నారు. ప్రజలు తమ కష్టార్జితంతో కొనుగోలు చేసిన కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లను నిషేధిత జాబితాలో చేర్చినట్లయితే వాటిని బేషరతుగా తొలగించి, బాధితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ధరణి వ్యవస్థ మిగతా 3లో..

## మరో భూ సేకరణ పిడుగు..



- వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో 1250 ఎకరాల సేకరణకు నిర్ణయం
- లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి వినియోగం
- కొనసాగుతున్న ఎంజాయ్‌మెంట్ సర్వే
- త్వరలో నోటిఫికేషన్‌కు రెవెన్యూ శాఖ రంగం సిద్ధం
- ఇప్పటికే పరిగి ఇండస్ట్రియల్ పార్కుకు వ్యతిరేకంగా కొనసాగుతున్న రైతుల ఆందోళనలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** వికారాబాద్ జిల్లా రైతాంగంపై మరో భూ సేకరణ పిడుగు పడబోతున్నది. పరిగి మండలంలోని సయ్యద్‌పల్లి, అల్లాపూర్‌లో పెద్ద మొత్తంలో భూసేకరణకు రంగం సిద్ధమైంది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి గాను సుమారు 1250 ఎకరాలను సేకరించనున్నారు. ఇందులో భాగం గా సయ్యద్‌పల్లి గ్రామం లోని ఇండ్లు మినహా మిగతా భూములన్నీ (సబ్‌మెర్జ్) మునిగిపోనున్నాయి. సయ్యద్‌పల్లిలో 854 ఎకరాలు రిజర్వాయర్ నిర్మాణానికి, మరో 83 ఎకరాలు టన్నెల్ నిర్మాణానికి సేకరించనున్నారు. అదేవిధంగా అల్లాపూర్‌లో 258 ఎకరాలు రిజర్వాయర్ నిర్మాణానికి, మరో 47 ఎకరాలు టన్నెల్ నిర్మాణానికి తీసుకోనున్నారు. ప్రస్తుతం ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహిస్తున్నారు. టన్నెల్ నిర్మాణానికి రెండు గ్రామాల్లో, మిగతా 3లో..

## ఏఐ భయాందోళనలన్నీ అబద్ధం

### డోనాల్డ్ ట్రంప్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:** కృత్రిమ మే ధపై ఇటీవల భయాందోళనలు వ్యక్తం అవుతున్న విషయం తెలిసిందే. ఏఐతో మానవాళి అంతం అవుతుందని కొందరు నిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆ వ్యాఖ్యలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పందిం చారు. ఏఐ భద్రత గురించి వస్తున్న భయాలు అన్నీ అబద్ధం అని అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నా లజీ అంశంలో జాగ్రత్తలు తీసుకోవా లని వస్తున్న అభిప్రాయాలను ఆయన విమర్శించారు. ఏఐ పరిశ్రమలో జరుగుతున్న టెక్నాలజీ పరీక్షలను చెక్ చేసేందుకు థార్ట్ పార్టీ అవసరమని ఆంత్రోపిక్ సహ వ్యవస్థాపకుడు జాక్ క్లార్క్ వ్యాఖ్యలు చేయడంతో ట్రంప్ కూడా ఆ అంశంపై స్పందించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీలకు చెందిన పలువురు నిపుణులు కూడా కొన్ని రోజులగా ఏఐపై భయాందోళనలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ అనుమానాల వల్ల ఏఐ కంపెనీల షేర్లు పడిపోయాయి. సోషల్ మీడియా పోస్టులో ట్రంప్ స్పందిస్తూ.. ఏఐపై గ్లోబల్ వార్నింగ్ స్కామ్ ఉత్తదే అని, ర్యాడికల్ లెఫ్ట్ డెమోక్రాట్లు ఆ వదంతలు వ్యాపింప చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ నకిలీ వార్తల గుట్టును తాను విప్పుతున్నట్లు చెప్పారు. ఇది రష్యా నకిలీ బెదిరింపులు అని కూడా ఆయన అన్నారు. ఏఐ రక్షణ కోసం కావాల్సింది బలమైన, స్మార్ట్ అధ్యక్షుడు అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. ఏఐ, డేటా సెంటర్లకు వ్యతిరేకంగా ఓ కుట్ర సాగుతోందని, ఈ అంశంలో కేవలం ఒక్క చైనా మాత్రమే సంతోషంగా ఉందని, ఏఐలో ఎవరు విజయం సాధిస్తే, వాళ్లే గెలిచినట్లు అవుతుందని ట్రంప్ అన్నారు. ఏఐ రంగంలో చైనా సాధిస్తున్న అభివృద్ధి పట్ల అమెరికా ఆందోళన

## తెలంగాణలో శాంతిభద్రతలు పతనం

- ఢిల్లీ వేదికగా కేటీఆర్ ఆగ్రహం
- ఖాకీల సమక్షంలోనే మూకదాడులు
- అధికార పార్టీ ఆదేశాలతో మా సిబ్బందిపై మఫ్టీ పోలీసులే ఈ దాడికి పాల్పడ్డరు!
- రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి విఘాతం
- కాంగ్రెస్ దురాగతాలపై ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటం



**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** రాష్ట్ర సాధకుడు, రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన ప్రధాన ప్రతిపక్ష నేత నివాసంపై దాడి మొదలుకొని.. రక్షణ కల్పించాల్సిన పోలీస్ స్టేషన్ గదుల్లోనే ప్రతిపక్ష నాయకుల వ్యక్తిగత సహాయకులపై ముసుగులతో సామూహిక దాడి వరకు తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా పతనమయ్యాయని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీ వేదికగా మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని, పోలీసు యంత్రాంగం పక్షపాత పోకడలను తీవ్రస్థాయిలో ఎండగట్టారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రత్యర్థులపై రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతూ, ఖాకీల సమక్షంలోనే మూకదాడులను ప్రోత్సహిస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ నివాసంపై జరిగిన దాడిని అడ్డుకునేందుకు తాము అకడికి చేరుకుంటే, నిరసనకారులను నిలువరించాల్సిన పోలీసులు తమనే అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారని కేటీఆర్ గుర్తుచేశారు. రక్షణ కల్పించాల్సిన స్టేషన్ ప్రాంగణంలోనే తమపై కూడా దాడికి యత్నించారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించే గొంతులను అణచివేయడమే లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని, శాంతిభద్రతల పరిరక్షణను గాలికొదిలేసి ప్రతిపక్షాన్ని భయభ్రాంతులకు గురిచేయడమే ఎజెండాగా పెట్టుకున్నదని దుయ్యబట్టారు. తాజాగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో తన పీఆర్వో మహేశ్ ముదిరాజ్, పీఏ మహేందర్‌రెడ్డిపై జరిగిన దాడి అత్యంత దుర్మార్గమైన పరిణామమని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. విచారణ పేరుతో వారిని ఉదయం 10 గంటలకే స్టేషన్‌కు పిలిపించి, హైకోర్టు ఉత్తర్వులు ఉన్నా కావాలనే రాత్రి వరకు కూర్చోబెట్టి, దాదాపు 15 మందితో పోలీస్‌స్టేషన్ ఇంటరాగేషన్ గదిలోనే పథకం ప్రకారం మూకుమ్మడి దాడికి పాల్పడ్డారని విమర్శించారు. స్టేషన్ లోపలే మాసులు ధరించిన దుండగులు చొరబడి దాడులు చేస్తుంటే అసలు చట్టబద్ధ పాలన ఎకడుందని నిలదీశారు. నిన్న పోలీస్ స్టేషన్‌లో మిగతా 3లో..

## మావోయిస్టు సుశీలారాణి లొంగుబాటు




- ముగిసిన 34 ఏండ్ల ప్రస్థానం
- 5 లక్షల రివార్డు అందజేసిన సీపీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** నిజామాబాద్ జిల్లాకు చెందిన మావోయిస్టు నాయకురాలు జనజీవన స్రవంతిలోకి వచ్చారు. 34 ఏండ్ల పాటు మావోయిస్టు ఉద్యమంలో చురుకుగా పాల్గొని, ఛత్తీస్‌గఢ్ లోని మూడ్ డివిజన్ కమిటీ, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, డీసీఎం హోదాల్లో పని చేసిన నక్క సుశీలారాణి అలియాస్ లతాలలిత, జ్యోతి, మాధవి, శ్వేత మంగళవారం నిజామాబాద్ సీపీ మిగతా 3లో..

## సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



- సస్పెన్షన్ ఎత్తివేసి అసెంబ్లీకి అనుమతించండి
- 22ఏ అంశంపై ఆధారాలు సభ ముందుంచుతా
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సవాల్ ఫోర్త్ సిటీ పేరిట నగరం లూటీ: వివేకానంద ఫైర్ 2లో..

## 'రియల్' సెటిల్‌మెంట్ల గొడవ..



- రౌడీషీటర్ దారుణ హత్య
- పంపకాల్లో తేడాపై ఆగ్రహం
- కడాయి, వేట కొడవళ్లతో దాడి
- బండ్లగూడలో ఘటన..

వివరాలు 2లో..

## అసెంబ్లీలో నేడు 22ఊ నిషేధిత భూముల అంశంపై కీలక చర్చ!



**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** తెలంగాణ అసెంబ్లీలో నేడు 22ఊ నిషేధిత భూముల అంశంపై కీలక చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. దీనిపై ప్రభుత్వం కీలక ప్రకటన చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్, ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్ కింద అసైన్డ్ భూముల్లో వెలిసిన కాలనీలు, నివాసాలను 22ఊ నిషేధిత లిస్ట్ నుంచి ఎత్తేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు బాధితులకు ఊరట కలిగిస్తూ అసెంబ్లీలో జీవీ రేవంత్ ప్రకటిస్తారని సమాచారం.

## ఇందిరమ్మ ఫ్లాట్ల దరఖాస్తు గడువు పెంపు




**హైదరాబాద్, సెప్టెంబర్ 16** హైదరాబాద్ క్యూర్‌లో ఎల్బీనగర్, గోషామహల్, చాంద్రాయణగుట్ట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఎల్ఐజీ ఫ్లాట్ల దరఖాస్తుల గడువు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మంగళవారంతో గడువు ముగియనుండగా.. ఈ నెల 20 వరకు అవకాశం కల్పించారు. కాగా ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో డ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసిన విషయం తెలిసిందే.

## కాంగ్రెస్ ఇన్‌చార్జి బాధ్యతలు వీడనున్న మీనాక్షి!



**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి బాధ్యతల నుంచి మీనాక్షి నటరాజన్ తప్పుకోనున్నారు. లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఆర్థికశాస్త్రం విభాగానికి సంబంధించి పది నెలల కోర్సులో చేరుతున్న నేపథ్యంలో ఆమె ఇన్‌చార్జి బాధ్యతల నుంచి తప్పుకొంటున్నారు. ఈ నెల 18న ఆమె పార్టీ బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఈ నెల 21న లండన్‌కు ప్రయాణం అవుతున్నట్లు వెల్లడించాయి. వాస్తవానికి ఈ కోర్సులో చేరేందుకు ఆమెకు కొద్ది నెలల కిందటే సీటు వచ్చినా.. ఆర్థిక స్థోమత లేక చేరలేదు. తాజాగా లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ స్కాలర్ షిప్పు మంజూరు చేయడంతో ఆ కోర్సులో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ విషయాన్ని ఆమె ఇప్పటికే ఏఐసీసీ పెద్దలకు చెప్పేశారని గాంధీభవన్ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో సీడబ్ల్యూసీ శాశ్వత ఆహ్వానితుడు ఎస్. చెల్ల కుమార్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు ముకుల్ వాస్నిక్, పార్టీ సీనియర్ నేత శక్తి సిన్హా గోహిల్, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కడిక్కున్నిల్ సురేష్ పేర్లను అధిష్ఠానం ప్రధానంగా పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ నెలాఖరులోగా తెలంగాణకు కొత్త ఇన్‌చార్జిని నియమించనున్నట్లు తెలుస్తోంది.

## అమెరికా నుంచి ఇజ్రాయెల్‌కు ఆయుధ ప్యాకేజీ..



- 40 వేల భారీ బాంబుల సరఫరా.. వివరాలు 4లో..

## మీసేవ కేంద్రాల్లో మొరాయిస్తున్న ఈ-కేవైసీ..

- అయోమయంలో నిషేధిత జాబితా బాధితులు 2లో..

# గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన కేసీఆర్ దంపతులు..!



హైదరాబాద్, సెప్టెంబర్ 16: వినాయక చవితి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సతీ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఎర్రవెల్లి నివాసంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కేసీఆర్, సతీమణి శోభ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్ కుమారుడు హిమాన్షు కూడా హాజరయ్యారు. తాత, నానమ్మతో కలిసి అతడు కూడా పూజలో పాల్గొన్నారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్స తీ సమేతంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఎర్రవెల్లి నివాసంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కేసీఆర్, సతీమణి శోభ పాల్గొన్నారు. మట్టి వినాయకుడికి పూజలు చేసి.. తెలంగాణ ప్రజానీకం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్ కుమారుడు హిమాన్షు కూడా హాజరయ్యారు.వినాయక చవితి పర్వదినం సందర్భంగా తెలంగాణ ప్రజలకు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించి, విజయాలను అందించే దైవంగా, వినాయకుణ్ణి హిందూ సమాజం కొలుచుకుంటుందని అన్నారు.

దైవ పూజలను, ధార్మిక క్రతువులు విఘ్నేశ్వరుని పూజతో ప్రారంభించడం ద్వారా హిందూ సంప్రదాయాల్లో గణనాయకునికి తొలి ప్రాధాన్యతనిస్తామని కేసీఆర్ తెలిపారు. వాడ వాడలా మండపాలు ఏర్పాటు చేసుకుని తొమ్మిది రోజుల పాటు గణేశ్ నవరాత్రులు జరుపుకుంటూ, పిల్లలు పెద్దలు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు నిర్వహిస్తారని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం తిరిగి గాడినపడి, పాడి పంటలతో తెలంగాణ రైతు కుటుంబాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా దీవించాలని కోరుతూ, ఏకదంతుడిని కేసీఆర్ ప్రార్థించారు.

# ఫ్యూచర్ లేని సిటీ మాకొద్దు



- ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ నాయకురాలు కవుల సరస్వతి
- మేడిపల్లిలో ఫ్యూచర్‌సిటీకి వ్యతిరేకంగా ముమ్మర ప్రచారం

హైదరాబాద్, సెప్టెంబర్ 16: రైతులకు, ప్రజలకు ఫ్యూచర్‌లేకుండా చేస్తున్న ఫ్యూచర్‌సిటీ తమకు వద్దని ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్త కవుల సరస్వతి అన్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని ఫార్మా బాధిత గ్రామమైన మేడిపల్లిలో మంగళవారం ఆమె ఫ్యూచర్‌సిటీకి వ్యతిరేకంగా ముమ్మర ప్రచారం చేశారు. ఫ్యూచర్‌సిటీ పేరుతో మేడిపల్లిలో ఏర్పాటు చేసే ఫార్మా కంపెనీలతో ప్రజలకు జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఫ్యూచర్‌సిటీకి వ్యతిరేకంగా గ్రామస్తులు పోరాటాన్ని ముమ్మరం చేయాలని, ప్రజలకు హాని చేసే ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.ఫార్మాసిటీని రద్దు చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రాగానే రైతులను మోసం చేయడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికే ఫార్మాకోసం సేకరించిన భూములను టీజీఐఐసీ పూర్తిగా ఆధీనంలోకి తీసుకోవడంతో రైతులు పంటలు వేయకపోవడంతో వ్యవసాయం కనుమరుగైందని, వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకపోవడంతో వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నాయకులను నమ్మి ఓట్లేస్తే వారు రైతులను నట్టేట ముంచారని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ సర్కార్ ఫార్మాసిటీ కోసం 19,333 ఎకరాలు సేకరిస్తే, అధికారంలోకి రాగానే ఫార్మాసిటీని రద్దు చేస్తామని, రైతుల భూములను తిరిగి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్.. మండలంలో 30 వేల ఎకరాల భూమికి ఎసరు పెట్టిందని విమర్శించారు. మండలంలో మొండిగౌరెల్లి, కొత్తపల్లి, మేడిపల్లి గ్రామాల్లో వేల ఎకరాల్లో భూములను సేకరిస్తున్నట్టు పేర్కొన్నారు.

# అక్రెడిటేషన్ కార్డుల గడువు పొడిగింపు




హైదరాబాద్, సెప్టెంబర్ 16: గతంలో అక్రెడిటేషన్ కార్డులు పొందిన అర్హులైన వరింగ్ జర్నలిస్టుల పాత కార్డుల గడువును అక్టోబర్ 1వరకు పొడిగించాలని హైకోర్టు మంగళవారం ఆదేశించింది. కొత్తగా కార్డులు కోరుతున్న వారికి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని తెలిపింది. ఉర్దూ వరింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాబితాలోని 535 మందిలో 268 మందికే గతంలో అక్రెడిటేషన్ కార్డులు ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. దీంతో తదుపరి విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

# గురుకుల టీచర్ల విధులపై వివరణ ఇవ్వండి

## హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 16: రాష్ట్రంలోని బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రస్తుతం అమలవుతున్న పనివేళలతోపాటు ఉపాధ్యా యులకు అప్పగిస్తున్న బోధనేతర విధులపై వివరణ ఇవ్వాలని హైకోర్టు ప్రభుత్వానికి స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది.

# బాలికపై లైంగికదాడి.. పోక్సో కేసు నమోదు




హైదరాబాద్, సెప్టెంబర్ 16: మానసిక స్థితి సరిగాలేని పదిహేడేళ్ల బాలికపై లైంగికదాడి ఘటన పెద్దపల్లి జిల్లాలో ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ధర్మారం మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక తొమ్మిదో తరగతి చదువు తున్నది. గ్రామానికి ఓ వ్యక్తి బాలికకు మాయమాటలు చెప్పి ఇంటికి తీసుకెళ్లాడు. పాఠశాలకు గైర్హాజరు కావడంతో ఉపాధ్యాయులు బాలిక ఇంటికి వెళ్లారు.తండ్రి బడికి ఎందుకు వెళ్లడం లేదని కూతురును ప్రశ్నించడంతో.. సదరు వ్యక్తి తనకు డబ్బులు ఇచ్చి లైంగిక దాడికి పాల్పడినట్టు తెలిపింది. ఈ విషయాన్ని గ్రామంలోని కులపెద్దలకు బాధితురాలు తండ్రి చెప్పడంతో పెద్దమనుషుల సమక్షంలో నిందితుడు తప్పు ఒప్పుకొని బాధితురాలి తండ్రి కాళ్లు మొకి వెళ్లిపోయినట్టు తెలిసింది. ఈ సమాచారం పోలీసులకు అందడంతో బాధితురాలి నుంచి వాంగ్మూ లం తీసుకున్నారు. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి, బాలికను వైద్యపరీక్షల కోసం దవాఖానకు తరలించారు.

# 'రియల్' సెటిల్‌మెంట్ల గొడవ..

- రౌడీషీటర్ దారుణ హత్య
- పంపకాల్లో తేడాపై ఆగ్రహం
- కడాయి, వేట కొడవళ్లతో దాడి
- బండ్లగూడలో ఘటన..



హైదరాబాద్, సెప్టెంబర్ 16: రియల్ ఎస్టేట్ వ్యాపారంలో సెటిల్‌మెంట్ల ద్వారా వచ్చిన డబ్బు పంపకాల వివాదం ముదిరి ఓ రౌడీషీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. ఓ రౌడీషీటర్ తన గ్యాంగ్‌తో కలిసి మరో రౌడీషీటర్ కండ్లల్లో కారం చల్లి.. కడాయి, వేట కొడవళ్లతో దాడి చేసి అంత మొందించాడు. సంచలనం రేపిన ఈ ఘటన సోమవారం రాత్రి హైదరాబాద్ నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బండ్లగూడ సుప్రీం వైన్స్‌లో జరిగింది. కాగా, రౌడీషీటర్లు ఇద్దరూ చిన్న నాటి స్నేహితులు కావడం గమనార్హం. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా ఇల్లెందు పట్టణానికి చెందిన మహ్మద్ నయీమ్(35), ఉమామహేశ్వర్ అలియాస్ జేకే మహేశ్ ఇద్దరు మిత్రులు. కలిసి చదువుకున్నారు.చదువు అబ్బకపోవడంతో హత్యలు, దాడులు, గొడవలు చేయ డం ఇద్దరికి పరిపాటిగా మారింది. దీంతో ఇల్లందు పోలీసులు వీరిద్దరిపై రౌడీషీట్ తెరిచారు. ఇద్దరు ఇల్లందులోనే కాకుండా హైదరాబాద్ శివారుతోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సెటిల్‌మెంట్ల చేయడం, అడ్డు వచ్చిన వారిని హత్య చేస్తూ డబ్బులు సంపాదించడం మొదలుపెట్టారు. ఆరు నెలల క్రితం సెటిల్‌మెంట్ డబ్బుల పంపకాల విషయంలో ఇద్దరి మధ్య వివాదం మొదలైంది. దీంతో మహేశ్, నయీమ్‌పై కక్ష పెంచుకున్నాడు. ఇది గ్రహించిన నయీమ్ ఇల్లెందు నుంచి బండ్లగూడ సమీపంలోని రాజీవ్ స్వగృహ సముదాయాల్లోని సీ బ్లాక్‌కు మకాం మార్చాడు. నయా మ్ అంతకుముందే భార్యతో విడాకులు తీసుకొని మరొకరితో సహజీవనం చేస్తున్నాడు. ఆరు నెలలుగా బండ్లగూడలో నివాసముంటున్న నయీమ్ అప్పుడప్పుడు మిత్రులతో కలిసి బండ్లగూడ చౌరస్తా సమీపంలోని సుప్రీం వైన్స్‌లో మద్యం సేవించేవాడు. వినాయక చవితి సోమవారం సాయంత్రం ఎప్పటిలాగే నయీమ్‌తన మిత్రులతో కలిసి సుప్రీం వైన్స్‌లో మద్యం సేవిస్తుండగా, రాత్రి 9 గంటల సమయంలో కారులో సుమారు ఏడుగురు చేరుకున్నారు. నయీమ్ వద్దకు మొదట ఇద్దరు వ్యక్తులు వచ్చి కండ్లల్లో కారం చల్లారు. వెంటనే మిగతా వారు ఒక్క ఉదుటున అక్కడున్న కడాయిలతో నయీమ్ తల, ఎదరొమ్ముపై దాడి చేశారు. వేట కొడవళ్లతో దాడి చేశారు. నయీం చనిపోయాడని నిర్ధారించుకున్న తర్వాత వారు కారులో పరారయ్యారు. నయీం వెంట ఉన్న మిత్రుల్లో సాయి భుజానికి స్వల్ప గాయమైంది. నాగోల్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి సీసీటీవీ కెమెరాలను పరిశీలించి.. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నయీమ్‌ను హత్యచేసిన వారిలో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. మిగతా వారి కోసం గాలిస్తున్నారు.

# సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- సస్పెన్షన్ ఎత్తివేసి అసెంబ్లీకి అనుమతించండి
- 22ఏ అంశంపై ఆధారాలు సభ ముందుంచుతా
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సవాల్ ఫోర్త్ సిటీ పేరిట నగరం లూటీ: వివేకానంద ఫైర్




హైదరాబాద్, సెప్టెంబర్ 16: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు గాలికొదిలేసి ప్రతిపక్ష నేతలపై కక్షసాధింపు చర్యలకు, భౌతిక దాడులకు పాల్పడుతున్నదని బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అసెంబ్లీ విప్ కేపీ వివేకానందగౌడ్ మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి ప్రసంగం, 22ఏ భూముల వ్యవహారం, నూతన క్యూర్ చట్టం రూపకల్పనలోని లోపాలు, పోలీస్ స్టేషన్లలో చోటుచేసుకుంటున్న దాడుల పరంపరపై కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. శాసన సభలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసత్యమని, మంత్రి తనకు అనుకూలమైన విషయాలు మాత్రమే ప్రస్తావిస్తూ సభను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. 60 ఏండ్లుగా ప్రజలు నివసిస్తున్న భూములను, ప్రభుత్వ లేఅవుట్లను సైతం కబ్జాదారులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం దారుణమని, ఇదే విషయాన్ని జయప్రకాశ్ నారాయణ సైతం స్పష్టంచేశారని గుర్తుచేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ, ప్రస్తుత కాంగ్రెస్ పాలన తొలి ఏడాదిలోనూ సాఫీగా జరిగిన రిజిస్ట్రేషన్లను ఇప్పుడు అకారణంగా నిలిపివేయడంపై కలెక్టర్ సహా ఉన్నతాధికారులను కలిసినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. 22ఏ భూముల వివాదంపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రిని మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. 'నాపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేసి అసెంబ్లీకి అనుమతిస్తే, అన్ని ఆధారాలతో 22ఏ అంశంపై నిజాలు సభ ముందుం చుతాను. నేను చెప్పేవి అబద్ధాలని నిరూపిస్తే రాజకీయాల నుంచే శాశ్వతంగా తప్పుకుంటా' అని సవాల్ విసిరారు. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం, పోలీస్ స్టేషన్ల పరిధిలోనే కేటీఆర్ పీఆర్వో, పీఏపై దాడులు జరిగే స్థాయికి శాంతిభద్రతలు దిగజారడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు.క్యూర్ బిల్లుపై వివేకానందగౌడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ఏకంగా 465 పేజీల ముసాయిదా కలిగిన సుదీర్ఘమైన, కీలకమైన చట్టాన్ని శాసనసభలో కేవలం అరగంట వ్యవధిలో చర్చించి, ఒకే రోజులో పాస్ చేసుకోవడం విడ్డూరంగా ఉన్నదని విమర్శించారు. 1955 నాటి మున్సిపల్ చట్టాన్ని రద్దు చేసి, కొత్త నిబంధనలు తెచ్చే ముందు అన్ని రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల అభిప్రాయాలు సేకరించాల్సి ఉండగా, ప్రభుత్వం దోపిడీ కోసమే ఆదరాబాదరగా బిల్లును నెగ్గించుకుందని ఆరోపించారు.హైదరాబాద్ నగరం రాష్ట్రానికి బంగారు గుడ్లు పెట్టే బాతు లాంటిదని, దాన్ని అభివృద్ధి చేయాల్సిందిపోయి ఫోర్త్ సిటీ పేరిట నగరాన్ని లూటీ చేసేందుకు ఈ చట్టాన్ని ఆయుధంగా మార్చుకుంటున్నదని వివేకానంద గౌడ్ ధ్వజమెత్తారు. కొత్త చట్టం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం పడుతుందని, స్థానిక సంస్థల ప్రతినిధులు, రాబోయే మూడు కార్పొరేషన్ల చైర్మన్లు, చివరకు ఎమ్మెల్యేల అధికారాలను సైతం కాలరాసి, సర్వ అధికారాలను ముఖ్యమంత్రికే కట్టబెట్టారని మండిపడ్డారు. ఈ చట్టం న్యాయస్థానాల్లో నిలబడదని, దీనిపై న్యాయ నిపుణులతో సంప్రదించి లీగల్‌గా పోరాటం చేస్తామని స్పష్టంచేశారు.

# కరెంట్ కోతలపై రైతన్న కన్నెర్ర

- పలుచోట్ల సబ్‌స్టేషన్ల ముట్టడి, ధర్నాలు, రాస్తారోకోలు
- యూరియా కోసం పెనుబల్లిలో ఆందోళన



హైదరాబాద్, సెప్టెంబర్ 16: విద్యుత్తు కోతలపై రైతులు మండిపడుతున్నారు. కరెంటు లేక పంటలు ఎండిపోతున్నా యం టూ రైతులు కొన్ని రోజులుగా చేపడుతున్న ఆందోళనలు మంగళవారం కూడా కొనసా గాయి. ఇందులో భాగంగా వనపర్తి జిల్లా చందా పూర్ సబ్‌స్టేషన్ ఎదుట పలు గ్రామాల రైతులు నిరసనకు దిగారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ ఆధ్వర్యంలో వంటావార్పు నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సల్కర్‌పేట్ సబ్‌స్టేషన్‌ను రైతులు ముట్టడించారు. ఈ సందర్భంగా చేపట్టిన ధర్నాలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పాల్గొని ప్రభు త్వ వైఖరిపై మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్త కరెంట్ సరఫరాతో రైతులు ఆగమవుతు న్నారని ఆందోళన వ్యక్తంచేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలం తీగలపల్లి, జనుంపల్లి, బావాయిపల్లి గ్రామాలకు చెందిన వందలాది మంది రైతులు తీగలపల్లి సబ్‌స్టేషన్ ఎదుట రోడ్డుపై బైఠాయించారు.

# ముసుగు దాడిపై విచారించాలి

## మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్



హైదరాబాద్, సెప్టెంబర్ 16: సైబరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరైన బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఆర్వో, పీఏపై కొందరు ముసుగులు ధరించిన వ్యక్తులు దాడికి ప్రయత్నించిన ఘటనపై సమగ్ర విచారణ జరుపాలని మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించాలని, బాధ్యులను గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముసుగులు ధరించిన సుమారు 15 మంది వ్యక్తులు ఇంటరాగేషన్ రూమ్‌లోకి ప్రవేశించగా, అకడున్న బీఆర్ఎస్ లీగల్ బృందం సభ్యులు అడ్డుకోవడంతో వారు అకడి నుంచి పారిపోయారని తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లోనే ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయమని పేర్కొన్నారు. ముసుగులు ధరించిన వ్యక్తులు ఎవరు? వారి వెనుక ఎవరున్నారు? ఘటనకు దారితీసిన కారణాలేమిటో? అన్న అంశాలపై దర్యాప్తు ద్వారా తేల్చాలని కోరారు. దాడి ఘటనను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. పోలీస్‌స్టేషన్ వంటి భద్రత కలిగిన ప్రదేశంలోకి సుమారు 15 మంది ముసుగులు ధరించి రావడంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. రాజకీయ విభేదాలు భౌతిక దాడులకు దారితీయకూడదని, ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నిజానిజాలు వెల్లడించాలని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల గడువు పొడిగింపు..

## 4 నియోజకవర్గాల ప్రజలకు 20వరకు అవకాశం



హైదరాబాద్, సెప్టెంబర్ 16: హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ పథకం కింద నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజల నుంచి ఈ నెల 20వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు హౌసింగ్ బోర్డు వైస్‌చైర్మన్ వీపీ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ పథకంలో భాగంగా తొలుత 16 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి దరఖాస్తులను స్వీకరించినట్టు పేర్కొన్నారు. చాంద్రాయణగుట్ట, ఎల్బీనగర్, ముషీరాబాద్, గోషామహల్ పరిధిలో నిర్మించనున్న టవర్లలోని ఇండ్ల కోసం దరఖాస్తుల గడువు పొడిగించినట్టు వెల్లడించారు. పూర్తి వివరాలకు tghb. telangana. gov.in వెబ్‌సైట్, లేదా హౌసింగ్ బోర్డు కాల్ సెంటర్ నంబర్ 040-24603572ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# మీసేవ కేంద్రాల్లో మొరాయిస్తున్న ఈ-కేవైసీ..

## అయోమయంలో నిషేధిత జాబితా బాధితులు

హైదరాబాద్, సెప్టెంబర్ 16: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 22ఏ నిషేధిత జాబితా ప్రకంపనలు బాధితులను ఇంకా వెంటాడుతూనే ఉ న్నాయి. నిషేధిత భూముల జాబితా త యారీలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా పట్టా భూములు సైతం అందులోకి వెళ్లా యి. తమ భూములను నిషేధిత జాబితా నుంచి కాపాడుకోవడం కోసం బాధితు లు మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవడానికి క్యూకడుతున్నారు. ఫలితంగా వారం రోజులుగా రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా మీసేవ కేంద్రాల్లో ఈకేవైసీ సేవల్లో అంతరాయం ఏర్పడటంతో భూ బాధితులు అయోమయానికి గురవుతున్నా రు. మరోవైపు జాబితాలో దొర్లిన తప్పులను సవరించుకుంటూ తహసీల్దార్లు ఇటీవల పట్టా భూముల వివరాల ను కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# (మొదటిపేజీ తరువాయి)

## 22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి..

ప్రజల ఆస్తులకు రక్షణ కవచంలా ఉండేదని కేటీఆర్ పేర్కొన్నారు. యజమాని వేలిముద్ర లేకుండా ఆస్తి బదిలీ చేయడం సాధ్యం కాని విధంగా భద్రత ఉండే దన్నారు. ప్రస్తుతం యజమానులకు తెలియకుండానే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, ఆస్తులు నిషేధిత జాబితాలోకి వెళ్తున్నాయని ఆరోపించారు. 'ఇది భూభారతి కాదు.. భూ హారతి' అని వ్యాఖ్యానిం చారు. అన్ని అడ్డగోలు చర్యలను నిలిపివేసి, ప్రజల యాజమాన్య హక్కులను రక్షణ కల్పించేలా యథాతథ పరిస్థితిని పునరుద్ధరించాలని కోరారు.అసైన్డ్ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ఇచ్చిన హామీని ఇప్పుడు అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసి, వారికి యాజమాన్య హక్కులు కల్పించాలని అన్నారు.అసైన్డ్ భూములకు పట్టాలిచ్చే పేరుతో ముందుగానే ఒప్పందాలు జరుగుతున్నాయన్న అనుమానాలు ఉన్నాయని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి పథకం వెనుక అక్రమాలు ఉన్నాయన్న తమ ఆరోపణలు భవిష్యత్తులో వెలుగులోకి వస్తాయని అన్నారు. 'రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది. తప్పు చేసిన వారిని వదిలిపెట్టం' అని పేర్కొన్నారు.ప్రధాన ప్రతిపక్షాన్ని సభ నుంచి బయటకు పంపారుప్రజాస్వామ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా నిరసన తెలిపే హక్కు తమకుందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సభ్యులు అనని మాటలను అంటగట్టి, సభ నుంచి బయటకు పంపారని ఆరోపించారు. ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అంశాల నుంచి తప్పించుకునేందుకే తమను సస్పెండ్ చేసిందన్నారు. 'సస్పెండ్ చేసినప్పటికీ మేము ప్రజల్లోనే ఉన్నాం. ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూనే ఉంటాం. 22ఏ అంశమైనా, ప్రజల భూముల సమస్యలైనా ప్రజల మధ్యకు తీసుకెళ్తాం' అని కేటీఆర్ అన్నారు.

## మరో భూ సేకరణ పిడుగు..

రిజర్వాయర్ నిర్మాణానికి అల్లాపూర్‌లో ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తయ్యింది. రిజర్వాయర్ నిర్మాణానికి సయ్యద్‌పల్లిలో సర్వే నిర్వహించాల్సి ఉన్నది. ఈ సర్వే పూర్తయిన వెంటనే భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చేందుకు జిల్లా రెవెన్యూ యంత్రాంగం సన్నద్ధం అవుతున్నది. మరోవైపు ఎన్నో ఏండ్లుగా భూములను సాగు చేసుకుంటున్న రైతులు మా బతుకులను రోడ్డున పడేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పరిగి మండలంలోని కాళ్లాపూర్ రైతులు భూములు తీసుకోవద్దంటూ ఉద్యమం చేస్తున్నారు. ఇండస్ట్రియల్ పార్కుకు వ్యతిరేకంగా రైతులు కదం తొక్కుతున్నారు. మూడు రోజుల క్రితం అసెంబ్లీలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఇండస్ట్రియల్ పార్కు కోసం భూ సేకరణ పూర్తి చేస్తామని అనడంతో మరోసారి రైతులు ఆందోళన బాట పట్టారు. రైతులను అరెస్ట్ చేసిన పోలీసులు, ఆ తర్వాత వదిలిపెట్టారు. ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడంపై రైతులు మండిపడుతున్నారు. ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటున్న భూములను ఇవ్వమంటే ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూములను లాక్కుంటే బతుకులు ఆగం అవుతాయని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు జారీ చేసిన భూసేకరణ ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పరిగి మండలంలోని కాళ్లాపూర్, రాపోల్ గ్రామాల పరిధిలోని 1197 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిపైనే ఇప్పుడు రైతులు ఆందోళనలు చేపడుతున్నారు. తాజాగా సయ్యద్‌పల్లి, అల్లాపూర్‌లో కూడా భూసేకరణకు ప్రభుత్వం పూనుకోవడం ఆ రెండు గ్రామాల రైతుల్లో ఆందోళనకు కారణమైంది.

## తెలంగాణలో శాంతిభద్రతలు పతనం

తన సిబ్బందిపై విరుచుకుపడింది కాంగ్రెస్ గూండాలా.. లేక మఫ్టీలో ఉన్న పోలీసులా? అనేది తక్షణమే తేలాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అధికార పార్టీ పెద్దల ఆదేశాలతో పోలీసులే మఫ్టీ దుస్తుల్లో ఈ అకృత్యానికి పాల్పడ్డారనే బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. స్టేషన్ లోపల, వెలుపల ఉన్న సీసీటీవీ ఫుటేజీలను బయటపెట్టి, సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి దాడి వెనుక ఉన్న సూత్రధారులను సమాజం ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో పోలీస్ శాఖ అధికార కాంగ్రెస్ పార్టీకి అనుబంధ విభాగంలా, సాధారణ కార్యకర్తల కంటే దారుణంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. స్టేషన్ లోపల ప్రాణాంతక దాడి జరిగినా ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం పోలీసుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట అని విమర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు స్వయంగా ఐదు గంటల పాటు స్టేషన్‌లో నిరీక్షించి, జీరో ఎఫ్ఐఆర్ అయినా నమోదు చేయాలని లిఖితపూర్వకంగా కోరినా పట్టించుకోలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. కనీస ఫిర్యాదును కూడా స్వీకరించలేని దుస్థితిలో రాష్ట్ర పోలీస్ వ్యవస్థ కొట్టుమిట్టాడుతున్నదని, బాధితులకు అండగా ఉండాల్సిన రక్షకభటులే అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి నిందితులకు కొమ్ముకాస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ సరార్ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పరిష్కారంలో పూర్తిగా విఫలమై తీవ్ర నిరాశానిస్పృహల్లో కూరుకుపోయిందని కేటీఆర్ దుయ్యబట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, పాలనా వైఫల్యాలపై ప్రతిపక్షం అడుగుతున్న సూటి ప్రశ్నలకు సమా ధానం చెప్పలేకనే ప్రజల దృష్టిని మళ్లించేందుకు (అటెన్షన్ డైవర్షన్) ప్రతిరోజూ ఇలాంటి కుట్రలు, దాడులకు తెరలేపుతున్నదని ధ్వజమెత్తారు. వెయ్యి రోజుల తర్వాత తాము సంధిస్తున్న నిలదీతలను తట్టుకోలేకనే భౌతిక దాడులను ఆయుధంగా మార్చుకున్నారని మండిపడ్డారు. పోలీస్ యంత్రాంగం అధికార పార్టీ చేతుల్లో కీలుబొమ్మగా మారిన నేపథ్యంలో, తమపై జరిగిన అ మానుష దాడిపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని కేటీఆర్ స్పష్టంచేశారు. పోలీసులు కనీస ఎఫ్ఐఆర్ నమోదు చేయని పరిస్థితుల్లో కోర్టుల ద్వారానే తమ కు పూర్తి న్యాయం జరుగుతుందన్న విశ్వాసం ఉన్నదని పేరొన్నారు. న్యాయవ్యవస్థ ద్వారా అసలు దో షులను బోనులో నిలబెడుతామని హెచ్చరించారు. ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు బనాయించినా, భౌతిక దాడులతో భయపెట్టాలని చూసినా ప్రజల పక్షాన నిలదీసే తమ పోరాటం ఆగదని కేటీఆర్ తేల్చిచెప్పారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ సాగుతున్న ఈ అరాచక పాలనపై అసెంబ్లీ లోపల, వెలుపల ప్రజలతో కలిసి గళమెత్తుతామని, కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న పోలీస్-గూండారాజ్ దురాగతాలను ప్రజాక్షేత్రంలోనే ప్రజలతో కలిసే తేల్చుకుంటామని హెచ్చరించారు. తెలంగాణ కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఉద్యమించిన నేత, ప్రజల చేత రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఎన్నికైన ప్రస్తుత శాసనసభ ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ఇంటిపైనే అధికార పార్టీ శ్రేణులు దాడులకు తెగబడటం అత్యంత హేయమైన చర్య అని కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్ర చరిత్రలోనే ఇలాంటి దుర్మార్గమైన సంస్కృతి ఎన్నడూ లేదని, ఒక సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి నివాసానికే భద్రత లేకపోతే రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితేందని ప్రశ్నించారు. వ్యవస్థలను చేతుల్లోకి తీసుకొని ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడటం కాంగ్రెస్ అరాచక పాలనకు ప్రత్యక్ష నిదర్శనమని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## మావోయిస్టు సుశీలారాణి లొంగుబాటు




సాయిచైతన్య ఎదుట లొంగిపోయారు. కమిషనరేట్‌లోని కమాండ్ కంట్రోల్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వివరాలను సీపీ వెల్లడించారు. బోధన్ పట్టణంలోని శంకర్‌నగర్‌కు చెందిన నక్కల సుశీల 1992లో డిగ్రీ చేస్తున్న సమయంలో మావోయిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితురాలై అజ్ఞాతంలోకి వెళ్లారు. హైదరాబాద్‌లో మావోయిస్టు సిటీ కమిటీ ఆర్గనైజర్‌గా పని చేసిన సుశీల వివిధ జిల్లాల కమిటీలో పనిచేస్తూ ముందుకు సాగారు. 1996-2002 వరకు పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పని చేస్తున్న ఆమెను ఆంధ్ర-ఒడిశా సరిహద్దు కమిటీ దండకారణ్య ప్రాంతానికి బదిలీ చేశారు. 2011లో బేసిక్ కమ్యూనిస్టు ట్రైనింగ్ స్కూల్ ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు. 2012-2014 వరకు పీఎల్‌జీఏ -2లో రాజకీయ శిక్షణ ఇవ్వడంలో బాధ్యతలు స్వీకరించారు. 2014-25 వరకు ఛత్తీస్‌గఢ్‌లోని మూడ్ ప్రాంతంలో డీవీసీలో బాధ్యతలు నిర్వహించి పలువురికి శిక్షణ ఇచ్చారు. లొంగిపోయిన సుశీలారాణికి రూ.5లక్షల రివార్డు చెక్కు ఇచ్చినట్టు సీపీ పేర్కొన్నారు. 2024-2026 వరకు 824మంది మావోయిస్టులు లొంగిపోగా వారి నుంచి 334 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని సీసీ తెలిపారు. మావోయిస్టు పార్టీలో ప్రస్తుతం తెలంగాణ ప్రాంతంలో ముగ్గురు మాత్రమే ఉన్నట్టు వెల్లడించారు. ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, జాడే రత్నాబాయి అలియాస్ సుజాత, వర్ష శేఖర్ అలియాస్ మంగి అజ్ఞాతంలో ఉన్నారని పేర్కొన్నారు. సమావేశంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సీఐ వెంకట్‌నారాయణ ఉన్నారు.

## ఏఐ భయాందోళనలన్నీ అబద్ధం

చెందుతోందని, ఆ దేశం తన విధానాలను కూడా మార్చుకుంటోందని చైనీస్ మీడియాలో ఇటీవల నిపుణులు పేర్కొన్నారు. ఏఐ పరిశ్రమలో చైనా నుంచి గట్టి పోటీ వస్తున్న విషయాన్ని అమెరికా గ్రహించిందని, ఒకవేళ అమెరికా ఆ రంగంలో మందగిస్తే, అప్పుడు ఏఐ వేగాన్ని చైనా అందుకుంటుందని ఫుడాన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జిన్ క్వియాంగ్ పేర్కొన్నారు.

# హైదరాబాద్ లో కొత్త బస్ టెర్మినల్స్



హైదరాబాద్, సెప్టెంబర్ 16: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ లో ప్రయాణీకుల కోసం కొత్తగా కీలక మార్పులకు సిద్దమైంది. అందులో భాగంగా నగరంలోని ఎంపిక చేసిన నాలుగు ప్రాంతాల్లో బస్ టెర్మినల్స్ ఏర్పాటుకు నిర్ణయించింది. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటన చేసారు. ఈ నాలుగు బస్ టెర్మినల్స్ ద్వారా నగరంలో ట్రాఫిక్ కష్టాలు తొలగటంతో పాటుగా ప్రయాణీకులకు ఆర్టీసీ సేవలు మరింత సులభతరం అవుతాయని వివరించారు. ఈ ప్రాజెక్టు కు సంబంధించి పూర్తి వివరాలను మంత్రి వెల్లడించారు.తెలంగాణ ప్రభుత్వం కొత్త నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించడానికి మరియు రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి నగరం నలువైపులా నాలుగు కొత్త ఆధునిక బస్ టెర్మినల్స్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా హైదరాబాద్ పరిధిలో నాలుగు కొత్త బస్ టెర్మినల్స్ ఏర్పాటుకు డిసైడ్ అయింది. ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర వైపు వెళ్లే బస్సుల కోసం సుమారు 100 ఎకరాల్లో భారీ ఇంటర్నేషనల్ బస్ టెర్మినల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. అదే విధంగా శంషాబాద్ విమానా శ్రయం సమీపంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన టెర్మినల్ ఏర్పాటు చేయనున్నారు. ఇక.. ఎల్బీనగర్ పరిధిలోని తూర్పు/దక్షిణ ప్రాంతాల ప్రయాణికుల కోసం కొత్త టెర్మినల్ ప్లాన్ చేసారు. అదే విధంగా ఘట్ కేసర్ వద్ద ఇతర ప్రాంతాల నుంచి వచ్చే బస్సుల రాకపోకల నియంత్రణకు వీలుగా టెర్మినల్ ఏర్పాటుకు నిర్ణయించారు. నగరంలో ట్రాఫిక సమస్యలను పరిష్కరిస్తూ.. ప్రయాణీకులకు సంబంధిత ప్రాంతాల బస్సులు ఒకే చోట అందుబాటులో ఉండే విధంగా వీటిని ప్లాన్ చేసారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు వైపు నుంచి హైదరాబాద్‌లోకి వచ్చే దూరప్రాంత, అంతర్ జిల్లా, అంత రాష్ట్ర బస్సులను నగరంలోని అంతర్గత ప్రాంతాల్లోకి రాకుండా ఆయా దిశల్లో ఏర్పాటు చేసే టెర్మినల్స్ వరకు మాత్రమే నడిపించే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు. విమానాశ్రయం వైపు వెళ్లే బస్సులు, హైదరాబాద్‌కు వచ్చే అంతర్‌జిల్లా బస్సులు కూడా అవసరాన్ని బట్టి నిర్దేశిత టెర్మినల్స్ వద్దే నిలిపి, అక్కడి నుంచి ప్రయాణికులను నగరంలోని వివిధ ప్రాంతాలకు తరలించే విధంగా లాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేయనున్నట్లు వెల్లడించారు. టెర్మినల్స్ నుంచి ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సులభంగా చేరుకునేలా సిటీ ఆర్టీసీ బస్సులు, మెట్రో రైలు, ఎంఎంటీఎస్ సేవలను సమన్వయం చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోంది.

## హైదరాబాద్ పునర్నిర్మాణంలో ప్రిన్స్ ఆగా ఖాన్ సహకారం కోరిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 16: తెలంగాణ చారిత్రక వారసత్వ సంపదను కాపాడుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-ఎ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. రాష్ట్రంలో చారిత్రక కట్టడాల పునరుద్ధరణ, మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టులో ఆగాఖాన్ ఫౌండేషన్ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా ఆయనతో విస్తృతంగా చర్చించారు. డిసెంబర్‌లో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక 'తెలంగాణ గ్లోబల్ సమిట్'కు హాజరు కావాల్సిందిగా ప్రిన్స్ రహీమ్‌ను ఆహ్వానించారు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యా, పర్యాటకం, వైద్య రంగాల్లో కలిసి పని చేద్దామని కోరారు. భారత పర్యటనలో ఉన్న ఆగా ఖాన్ ఫౌండేషన్ చైర్మన్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్- V హైదరాబాద్ వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు రేవంత్ రెడ్డి.తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగిన ఈ సమావేశంలో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి గుర్తుచేశారు. హైదరాబాద్‌తో ఆగా ఖాన్ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. తెలంగాణ వారసత్వ సంపద పరిరక్షణలో ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని, ఈ ఫౌండేషన్ సహకారంతో ఇటీవల శాసనమండలి భవనం, కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించామని వివరించారు. హైదరాబాద్ నగర పునర్నిర్మాణంలో భాగంగా మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై సిద్ధం చేసిన ప్రణాళికలను రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. మూసీ నది వెంట నైట్ ఎకానమీ కార్యకలాపాల దిశగా తీర్చిదిద్దుతున్న విషయాలను తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న చారిత్రక సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో సహకారం కావాలని కోరారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని, ప్రస్తుత ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్టు వివరించారు. ఈ ఏడాది డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు ఫ్యూచర్ సిటీలో నిర్వహించబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ ను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. సమ్మిట్‌కు 100కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణంపై ప్రిన్స్ ఆగా ఖాన్ అడిగి తెలుసుకున్నారు. 30,000 ఎకరాల్లో అత్యాధునిక సదుపాయాలతో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని, అంతర్జాతీయ విమానాశ్రయానికి 20 నిమిషాల దూరంలో నిర్మించే ఈ సిటీ నెట్ జీరో సిటీగా ఉండబోతోందని రేవంత్ రెడ్డి తెలిపారు.

## ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారులకు వీపీ గౌతమ్ హెచ్చరిక!



హైదరాబాద్, సెప్టెంబర్ 16: ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళ పథకం ద్వారా ఆర్ధిక సహాయం అందించి వారి ఇళ్ళ నిర్మాణానికి తెలంగాణా సర్కార్ విశేషంగా కృషి చేస్తుంది. ఈ క్రమంలో నగరంలోని ఇల్లు లేని పేదలకు కూడా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపట్టి వారికి డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ లను ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. క్యూర్ పరిధిలో ఈ మేరకు దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిశీలించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టారు.ఈ క్రమంలో హైదరాబాద్‌లో ఇందిరమ్మ టవర్స్‌కు ఎంపికైన లబ్ధిదారులకు తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వీపీ గౌతమ్ ముఖ్యమైన హెచ్చరిక జారీ చేశారు. బ్రోకర్లు లేదా మధ్యవర్తులను నమ్మి ఎలాంటి డబ్బులు చెల్లించవద్దని స్పష్టంగా సూచించారు. లక్కీ డ్రా ద్వారా ఎంపికైన అభ్యర్థుల్లో ఇప్పటివరకు 6,660 మంది క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిందని ఆయన తెలిపారు.మిగిలిన వారి పరిశీలనను కూడా ఈ వారంలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులుగా నిర్ధారించబడిన వారికి ఈ వారంలోనే అధికారిక కేటాయింపు పత్రాలు అందజేస్తామని భరోసా ఇచ్చారు.ఎంపికైన అభ్యర్థులు తమకు ఇల్లు వస్తుందా లేదా అని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మధ్యవర్తులను, దళారులను అసలే నమ్మొద్దన్నారు. మొత్తం ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, ప్రభుత్వ నియమాలకు అనుగుణంగా సాగుతోందని చెప్పారు.కొందరు బ్రోకర్లు, మధ్యవర్తులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఇల్లు మంజూరు చేయిస్తామని లేదా అధికారులతో మాట్లాడి సహాయం చేస్తామని చెబుతూ అమాయకుల నుంచి డబ్బులు వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని హెచ్చరించారు. గృహాల కేటాయింపు ప్రక్రియలో బ్రోకర్లు లేదా ఏ మధ్యవర్తికీ ఎలాంటి పాత్ర లేదని ఆయన స్పష్టం చేశారు. లబ్ధిదారులు ఎవరికీ లంచం, కమీషన్ రూపంలో డబ్బులు ఇవ్వవద్దని సూచించారు.కేటాయింపు పూర్తిగా ప్రభుత్వ నిబంధనలు, అర్హతలు, అధికారిక ప్రక్రియ ఆధారంగానే జరుగుతుందని చెప్పారు.మొదటి విడత మొత్తాన్ని చెల్లించాల్సిన అధికారిక బ్యాంకు ఖాతా వివరాలు, చెల్లించాల్సిన మొత్తం, గడువు వంటి సమాచారం కేటాయింపు పత్రంతోపాటే అధికారికంగా తెలియజేస్తామని పేర్కొన్నారు. కేటాయింపు పత్రంలో పేర్కొన్న అధికారిక ఖాతాకు మాత్రమే డబ్బులు జమ చేయాలని, వ్యక్తిగత ఖాతాలకు లేదా ఇతరులు చెప్పే ఖాతాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లించవద్దని హెచ్చరించారు. ఎవరైనా ఇల్లు మంజూరు చేయిస్తామని డబ్బులు అడిగినా లేదా అనధికారిక ఖాతాలకు చెల్లించమని కోరినా వెంటనే తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారిక సమాచారం కోసం తెలంగాణ హౌసింగ్ బోర్డు వెబ్‌సైట్ సందర్శించవచ్చన్నారు. లేదా కాల్ సెంటర్ నంబరు 040-24603572ను సంప్రదించవచ్చని గౌతమ్ తెలిపారు.

## ప్లాన్ మార్చిన రేవంత్, మంత్రులకు పిలుపు



హైదరాబాద్, సెప్టెంబర్ 16: తెలంగాణ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. బీఆర్ఎస్ లక్ష్యంగా సీఎం రేవంత్ కొత్త వ్యూహాల ను సిద్దం చేస్తున్నారు. అటు గులాబీ నేతలు సైతం సీఎం రేవంత్ ను టార్గెట్ చేస్తూ... సవాళ్లతో ముందుకు వెళ్తున్నారు. గ్రేటర్ ఎన్నికల సమరానికి సిద్ధం అవుతున్న వేళ కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో మంత్రులతో సీఎం రేవంత్ ప్రత్యేకంగా భేటీ అవుతున్నారు. కీలక నిర్ణయాల దిశగా సిద్దమయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. ప్రభుత్వం పైన విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ ను ఆత్మరక్షణలోకి నెట్టే విధంగా కార్యాచరణ తో సమాయత్తం అవుతున్నారు. అసెంబ్లీ సమావేశాల వేళ రెండు పార్టీల మధ్య నువ్వా నేనా అన్నట్లుగా ఆరోపణలు - ప్రత్యారోపణలు చోటు చేసుకున్నాయి. కాగా.. బీఆర్ఎస్ చేస్తున్న 22 ఏ భూమల వివాదం పైనా రేవంత్ ప్లాన్ మార్చారు. 22 ఏ భూముల వివాదంలో గులాబీ నేతలు ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. సీఎంతో పాటు గా మంత్రి పొంగులేటి పైన ఆరోపణలు గుప్పిస్తున్నారు. దీంతో.. ఈ అంశం పైన ప్రత్యేక అసెంబ్లీ సమావేశానికి నిర్ణయించారు. అసెంబ్లీ వేదికగానే బీఆర్ఎస్ ఆరోపణలకు సమాధానం చెప్పాలని రేవంత్ డిసైడ్ అయ్యారు. అందులో భాగంగా ముందుగా మంత్రులతో భేటీ అవుతున్నారు. అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం రేవంత్ కీలక సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ భేటీలో ప్రధానంగా 22ఊా నిషిద్ధ భూముల ఈ సమావేశం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ(ఎంసీహెచ్ఆర్‌డీ)లో ఈ భేటీ జరగనుంది. బుధవారం అసెంబ్లీలో 22ఊా భూముల ను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వివరాలు, అక్రమాలకు పాల్పడిన వారిపై విచారణ కు ప్రకటన చేసేందుకు సిద్ధం అవుతున్నారు. బీఆర్ఎస్ హయాంలోనే ఈ వివాదం మొదలైందనే అధారాలను సభలో ప్రవేశ పెట్టి... బీఆర్ఎస్ నేతలు ఈ తరహా నిషేధం ద్వారా భూములను సొంతం చేసుకున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారం పైన సభలోనే చర్చించి.. అన్ని అంశాలను బయట పెట్టాలని రేవంత్ డిసైడ్ అయ్యారు. అటు బీఆర్ఎస్ సైతం ఇందుకు కౌంటర్ గా తమ ప్లాన్ తో సిద్దం అవుతోంది.

## కొండా సురేఖపై మూకుమ్మడి దాడికి రెడీ..

### నెక్స్ట్ ఎన్నికలే టార్గెట్ గా వ్యూహం!

హైదరాబాద్, సెప్టెంబర్ 16: వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రిగా బర్తరఫ్ అయిన కొండా సురేఖ తాజా కార్యకర్తలు, ముఖ్య నాయకుల భేటీతో లోకల్ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ మంత్రి పదవి బర్తరఫ్ కావడం, ఆ తరువాత జరుగుతున్న పరిణామాలు ఇక్కడి రాజకీయ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేసింది. నువ్వా నేనా తేల్చుకుందాం అన్నట్టు ఆధిపత్యం కోసం నలుగురు ముఖ్య నేతలు తలపడనున్నారు. ఇప్పటి నుండే ఎవరి వ్యూహాల్లో వాళ్ళు ఉన్నారు. పదవి పోయినప్పటికీ కొండా సురేఖ కాంగ్రెస్ లోనే కంటిన్యూ అవుతానని చెప్పటంతో సురేఖ వరంగల్ తూర్పు నుండి ఎన్నికల బరిలో ఉంటారని స్పష్టం అయ్యింది. అంతేకాదు మళ్ళీ టికెట్ నాకే, నేనే గెలిచి తీరుతా, మళ్ళీ మంత్రిని అవుతానని కొండా సురేఖ చెప్పటం ఆమె తూర్పు విడిచి పెట్టేది లేదనే అంశం స్పష్టం చేస్తుంది. ఈ క్రమంలో తూర్పులో తమ పట్టు తగ్గలేదని నిరూపించుకోవడానికి కొండా దంపతులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు బీసీ సామాజిక వర్గంలో బలమైన నేతగా బస్వరాజు సారయ్యకు మంచి పేరు ఉంది. సురేఖ నిష్క్రమణతో వచ్చిన ఖాళీని భర్తీ చేసి నియోజకవర్గంలో మళ్లీ తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలని చూస్తున్నారు. అందుకోసం కొండా సురేఖ క్యాడర్ ను తనవైపు తిప్పుకునే పనిలో ఉన్నారు. వచ్చే ఎన్నికలలో తనకే టికెట్ ఇస్తారనే ధీమాతో ఉన్నారు. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన గుండు సుధారాణి,తాను కూడా బీసీ మహిళా నేతగా వచ్చే ఎన్నికల్లో టికెట్ ఆశించే అవకాశం ఉంది. వరంగల్ నగరంలో తనకున్న పద్మశాలి ఓటు బ్యాంక్, క్షేత్రస్థాయి బలంతో తూర్పు రాజకీయంలో కీలక పాత్ర పోషించడానికి సిద్ధమయ్యారు. ఈ క్రమంలో స్థానికంగా పట్టు కోసం ఆమె సైతం ప్రయత్నాలు మొదలుపెట్టారు.

## దానం పార్టీ ఫిరాయింపుపై తీర్పు నేడు



హైదరాబాద్, సెప్టెంబర్ 16: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ ఫిరాయింపు వ్యవహారంపై హైకోర్టు మరి కొన్ని గంటల్లో తీర్పు వెలు వరించనున్నది. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్ని కై, ఆ తర్వాత కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసిన దానంపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్లను స్పీకర్ కొట్టివేసిన విషయం తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్‌సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్ ధర్మాసనం బుధవారం తీర్పు వెలువరించనున్నది. బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికైన దానం నాగేందర్.. ఆ పార్టీకి రాజీనామా చేయకుండానే కాంగ్రెస్‌లో చేరారని, పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాదులు గండ్ర మోహన్ రావు, కే వివేక్‌రెడ్డి ఇప్పటికే హైకోర్టుకు తెలిపారు. ముఖ్యంగా దానం బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే కాంగ్రెస్ బీ-ఫారంతో సికింద్రాబాద్ లోక్‌సభ స్థానానికి పోటీచేయడం ఈ కేసులో అత్యంత కీలక ఆధారమని పేరొన్నారు.

# మాతో కలిస్తే జీరో టారిఫ్

- బలవంతుడిదే రాజ్యం కాకూడదు:
- జిన్‌పింగ్ 5 ప్రతిపాదనలు





**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:** దేశ రాజధాని వేదికగా కొనసాగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమ్మిట్ సందర్భంగా చైనా అయిదు ప్రతిపాదనలను ప్రవేశపెట్టింది. బ్రిక్స్ ను మరింత క్రియాశీలక శక్తిగా మార్చడానికి ఉద్దేశించిన వ్యూహాత్మక ప్రణాళికలు ఇవి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో నిర్వహించిన బ్రిక్స్ సెషన్ 2లో చైనా విదేశాంగ ప్రతినిధుల బృందం దీన్ని ప్రతిపాదించింది. సభ్య దేశాల అభివృద్ధికి తోడ్పడేలా అయిదు ప్రతిపాదనలు రూపొందాయి. జిన్ పింగ్ ప్రసంగ పాఠం ఇది. దీని ఫుల్ టెక్స్ట్ ను చైనా విడుదల చేసింది.దీని ప్రకారం.. అంతర్జాతీయ నియమ నిబంధనలు లేని ప్రపంచం ఓ ట్రాఫిక్ సిగ్నల్ లేని చౌరస్తా లాంటిదని, అక్కడ తీవ్ర గందరగోళం ఏర్పడటం ఖాయమని షీ జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. ప్రపంచవ్యాప్తంగా సమానత్వం, న్యాయం అందరికీ దక్కాలనేదే ప్రతి ఒక్కరి ఆకాంక్ష అని పేర్కొన్నారు. అంతర్జాతీయ నియమాలను ప్రపంచ దేశాలన్నీ కలిసి సంయుక్తంగా రూపొందించాలే తప్ప, కొన్ని శక్తులు మాత్రమే శాసించకూడదని స్పష్టం చేశారు. బలవంతుడిదే రాజ్యం.. అనే ఆలోచనకు కాలం చెల్లిందని, ఆ పద్ధతిని వీడాలని పిలుపునిచ్చారు.ఆర్థిక ప్రగతిని సాధించడంలో భాగంగా తమ మార్కెట్ ను మరింతగా స్వేచ్ఛా శైలిలో విస్తరిస్తోన్నామని జిన్ పింగ్ వెల్లడించారు. తమతో అధికారిక దౌత్య సంబంధాలు కలిగి ఉన్న 53 ఆఫ్రికా దేశాల ఉత్పత్తులకు ఎటువంటి కస్టమ్స్ టారిఫ్ లేకుండా చైనా మార్కెట్లోకి అనుమతించే జీరో టారిఫ్ వాణిజ్య సదుపాయాన్ని కల్పించినట్లు ప్రకటించారు. ఆఫ్రికా దేశాలకే పరిమితం కాకుండా ప్రపంచంలోని ఇతర పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలతో కూడా అవకాశాలను పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నామని, ఉమ్మడి ప్రయోజనాల కోసం ఏకపక్ష స్వేచ్ఛా వాణిజ్య విధానాలను మరింత వేగంగా విస్తరిస్తామని ఆయన స్పష్టం చేశారు. సభ్య దేశాల ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల, అంతర్జాతీయ స్థిరత్వానికి బ్రిక్స్ ఎంతగానో దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం అంతర్జాతీయ వేదికలపై చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా గ్లోబల్ సౌత్ దేశాలన్నీ కూడా ఏకతాటి పైకి రావాల్సిన అవసరం ఉందని, సానుకూల ప్రయోజనాల కోసం స్వీయ చొరవను తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఒకే సార్వభౌమత్వ విధానా లకు పరిమితం కాకుండా విభిన్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని బహుళ ధృవ ప్రపంచ నిర్మాణంలో బ్రిక్స్ పాత్రను సుస్థిరం చేయాలని సూచించారు. ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగం లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యతను జిన్‌పింగ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇందులో భాగంగా మొదటి ప్రతిపాదనగా ఓపెన్ సోర్స్ ఐటీ ఏఐ ఇనిషియేటివ్ ను ప్రకటించారు. దీని ద్వారా బ్రిక్స్ ఏఐ ఓపెన్ సోర్స్ కమ్యూనిటీని స్థాపించి సభ్య దేశాల్లో అధునాతన లాంగ్వేజ్ మోడల్స్ అభివృద్ధికి సహకారం అందించాలి. రెండో ప్రతిపాదనగా వాణిజ్యం, పెట్టుబడుల సౌలభ్యం కోసం ప్రత్యేక ఆర్థిక మండలి భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా నూతన పారిశ్రామిక ఐక్యవేదికను నిర్మించాలని సూచించారు. డిజిటల్ ఫైనాన్స్ సిస్టమ్ ను ప్రోత్సహించడంలో భాగంగా బ్రిక్స్ డిజిటల్ ఎకోసిస్టమ్ క్లౌడ్ ప్లాట్‌ఫారమ్ ను నిర్మిస్తామని జిన్‌పింగ్ హామీ ఇచ్చారు. దీని పరిధిలో సభ్య దేశాల ప్రతినిధులకు డిజిటల్ నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం, ఆధునిక టెక్నాలజీ మార్పిడిని సాగించడం వంటివి మూడో ప్రతిపాదనగా పేర్కొన్నారు. సంప్ర దాయ పరిశ్రమల రూపురేఖలను మార్చి వాటిని ఆధునీకరించడానికి వీలుగా స్మార్ట్ ఫ్యాక్టరీల నిర్మాణంలో పరస్పర సాంకేతిక ప్రమాణాలను మెరుగుపర్చాలనేది నాలుగో ప్రతిపాదనగా ఆయన వివరించారు. అయిదో ప్రతిపాదన కింద.. విద్యా, పరిశోధన రంగాల్లో నూతన మార్పుల కోసం బ్రిక్స్ ఇంజినీర్ కల్టివేషన్ అలయన్స్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇది సభ్య దేశాల యువ ఇంజనీర్ల నైపుణ్య ప్రమాణాలను పరస్పరం గుర్తించడానికి, శాస్త్రీయ పరిశోధన మార్పిడి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి సహాయపడుతుందని వ్యాఖ్యానించారు. ఇటువంటి ఆలోచనల ద్వారా మాత్రమే సభ్య దేశాలలో సాంకేతిక ప్రతిభ పెంపొందుతుందని, మానవ వనరుల వినియోగం సమర్థవంతంగా సాగుతుందని అన్నారు.

## అమెరికా నుంచి ఇజ్రాయెల్‌కు ఆయుధ ప్యాకేజీ..

- 40 వేల భారీ బాంబుల సరఫరా..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:** ఇజ్రాయెల్‌కు మరో భారీ ఆయుధ ప్యాకేజీని అందించేందుకు అమెరికా సిద్ధమవుతున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువరించింది. సుమారు 2.8 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.26 వేల కోట్లు) విలువైన ఈ ఆయుధ ఒప్పందంలో 40,000 భారీ బాంబులు ఉండనున్నట్లు సమాచారం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఈ ఆయుధ విక్రయానికి సంబంధించిన ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నట్లు వార్తలు వచ్చాయిప్రతిపాదిత ప్యాకేజీలో ఒక్కోటి టన్ను బరువుండే 20,000 ఎంకే-84 బాంబులు, 20,000 బీఎల్‌యూ-117 బాంబులు, 20,000 ఐ-2000 పెనిట్రేటర్ వార్‌హెడ్లు ఉన్నట్లు 'వాషింగ్టన్ పోస్ట్' పేర్కొంది. ఎంకే-84 వంటి అత్యంత శక్తివంతమైన బాంబులు భూగర్భ లక్ష్యాలను ఛేదించేందుకు ఉపయోగపడతాయి. మిగిలినవి భూమి ఉపరితలంపై అత్యధిక విస్తీర్ణంలో పేలుడు ప్రభావాన్ని కలిగించేందుకు ఉపయోగపడతాయి. ఈ ఒప్పందంలో ఎక్కువ భాగం ఫారిన్ మిలిటరీ ఫైనాన్సింగ్ విధానం ద్వారా నిధులు సమకూరనున్నట్లు వార్తా సంస్థలు తెలిపాయి. అంటే అమెరికా ప్రభుత్వం అందించే నిధులతో అమెరికా నుంచి ఇజ్రాయెల్ ఆయుధాలను కొనుగోలు చేస్తుంది. అంటే అమెరికా పన్ను చెల్లింపుదారుల నిధులతోనే ఈ కొనుగోలు జరుగుతోంది. ఈ ప్రతిపాదిత ఒప్పందం గురించి అమెరికా కాంగ్రెస్‌లోని సంబంధిత కమిటీలకు అనధికారికంగా సమాచారం అందినట్లు 'రాయిటర్స్' తెలిపింది. గాజాలో పౌరుల ప్రాణనష్టంపై ఆందోళనల నేపథ్యంలో 2024లో అప్పటి అధ్యక్షుడు జో బైడెన్ ప్రభుత్వం భారీ బాంబుల రవాణాను నిలిపివేసింది. అయితే ట్రంప్ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఆంక్షలను తొలగించారు. కాగా, తాజా ఒప్పందం తుది ఆమోదం, ఆయుధాల పంపిణీకి సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

# టీటీడీ ఉద్యోగులకు తీపి కబురు



**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** టీటీడీ ఉద్యోగులకు పాలక మండలి తీపి కబురు వినిపించింది. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉంటూ వస్తోన్న వారి కీలక సమస్య.. పరిష్కారం దిశగా అడుగు పడింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించడంతో.. దీనికి దాదాపుగా తెరపడినట్టేనని భావిస్తోన్నారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బోర్డు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సబ్‌కమిటీ ఇచ్చిన ప్రతిపాదనలపై బోర్డు ఏకగ్రీవంగా ఆమోదించింది కూడా.అదే.. హౌస్ సైట్ల అంశం. దీనికి సంబంధించి కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించే దిశగా కీలక అడుగు పడిందని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. హౌస్ సైట్ల కోసం సుమారు 230 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని వివరించారు. గతంలో వేసిన సబ్‌కమిటీ ఈ అంశాన్ని కూలంకషంగా పరిశీలించి, సమగ్ర ప్రతిపాదనను అందించిందని, దీన్ని టీటీడీ పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదించిందని చెప్పారు. ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారని, వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించినట్లు వివరించారు. టీటీడీ ఉద్యోగుల ఇంటి విషయంలో ప్రభుత్వం పూర్తి సహకారం ఉంటుందని చంద్రబాబు హామీ ఇవ్వడం.. వారి సంక్షేమం పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని బీఆర్ నాయుడు వ్యాఖ్యానించారు. బ్రహ్మోత్సవాలు పూర్తయిన వెంటనే ఉద్యోగుల హౌస్ సైట్ల ప్రతిపాదనలను కార్యరూపంలోకి తీసుకొస్తామని అన్నారు. టీటీడీ ఉద్యోగుల కోసం ప్రతిపాదించిన ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ కు కూడా అనుమతులు ఉన్నాయని, ప్రస్తుతం దీనిని ఫేజ్-1, ఫేజ్-2గా చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారని చెప్పారు. ఈ రెండు కార్యక్రమాలు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల హౌస్ సైట్ల సమస్య పరిష్కారం దిశగా తమ పాలకమండలి ఆధ్వర్యంలో ముందడుగు పడటం సంతృప్తినిచ్చే విషయమని చెప్పారు. టీటీడీ ఉద్యోగులు భక్తుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని బీఆర్ నాయుడు అన్నారు. తిరుమలకు వచ్చే భక్తులను సరైన మార్గంలో నడిపిస్తూ, వారికి సౌకర్యవంతమైన దర్శనం కల్పించడంతో పాటు అవసరమైన వసతులను అందించడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి తమ బోర్డు పూర్తి సహకారం అందిస్తుందని, అదే సమయంలో టీటీడీ ప్రతిష్ఠను దృష్టిలో ఉంచుకుని విధులు నిర్వర్తించాలని కోరారు.

## దేశంలో ఉద్యోగ సంక్షోభం..



### ఫ్రెషర్స్ పరిస్థితి దారుణం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:** ఒకప్పుడు ఇంజనీరింగ్ చదివారు అంటే ఉద్యోగం పక్కా వస్తుంది. ఐదు అంకెల జీతం వస్తుంది అని భావించే వారు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఇంజనీరింగ్ డిగ్రీ తీసుకున్నా ఉద్యోగం దొరుకుతుంది అన్న నమ్మకం ఇప్పుడు లేకుండా పోయింది. తాజా నివేదిక ప్రకారం దేశంలో ఇంజనీరింగ్ ఉద్యోగాల కోసం వెతుకుతున్నవారి సంఖ్య అందుబాటులో ఉన్న ఖాళీల కంటే చాలా ఎక్కువగా ఉంది. చదువుకుంటున్న వారు పెరగగా, అంతే స్థాయిలో ఉద్యోగాలు పెరగలేదు. ఫలితంగా ప్రతీ సంవత్సరం గ్రాడ్యుయేట్స్ అయిన వారు ఉద్యోగాల కోసం పడరాని పాట్లు పడుతున్నారు.2026 ఆగస్టు నాటికి దాదాపు 39.59 లక్షల మంది యాక్టివ్ ఇంజనీరింగ్ అభ్యర్థులు ఉండగా, ఉద్యోగాలు కేవలం 6.68 లక్షల మందికి మాత్రమే వచ్చాయి. సగటున ఒక్క ఉద్యోగానికి దాదాపు 5.9 మంది పోటీ పడుతున్నారు. ముఖ్యంగా 0 నుంచి 3 ఏళ్ల అనుభవం ఉన్నవారు మొత్తం అభ్యర్థుల్లో 45 శాతం ఉన్నా, వారికి దక్కుతున్న ఉద్యోగాలు 28 శాతం మాత్రమే. ఫ్రెషర్లకు మొదటి ఉద్యోగం సంపాదించడమే చాలా పెద్ద సవాలుగా మారింది.అనుభవం పెరిగేకొద్దీ పరిస్థితి కొంత మెరుగవుతోంది. 4 నుంచి 10 ఏళ్ల అనుభవం ఉన్నవారికి 54 శాతం ఉద్యోగాలు లభిస్తున్నాయి. 15 ఏళ్లు పైబడినవారిలో ఒక్క ఉద్యోగానికి 4.1 మంది మాత్రమే పోటీ పడుతున్నారు. ఐటీ రంగం మాత్రమే కాదు. మొత్తం ఇంజినీరింగ్ ఉద్యోగాల్లో ఐటీ, సాఫ్ట్‌వేర్ వాటా 33 శాతం మాత్రమే. మిగతా 67 శాతం తయారీ, నిర్మాణం, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఆటోమోటివ్, ఈవీ, ఎనర్జీ వంటి రంగాల్లో ఉన్నాయి. ఈ రంగాలలో కూడా పరిస్థితి అలాగే ఉంది. అయితే దేశంలో బెంగళూరు 19 శాతం ఉద్యోగాలతో ముందుంది. హైదరాబాద్ 12 శాతం వాటాతో మూడో స్థానంలో ఉంది. డిగ్రీ మాత్రమే చాలదు. నైపుణ్యాలు, అనుభవం, కొత్త రంగాల్లో నేర్చుకునే సామర్థ్యం ఉంటేనే ఉద్యోగం సాధ్యమవుతుందని నివేదిక స్పష్టం చేస్తోంది. ఏది ఏమైనా గతానికి భిన్నంగా ఇప్పుడు ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులు ఉద్యోగాల కోసం పడరాని పాట్లు పడటం కాస్త యువ ఇంజనీర్ల భవిష్యత్ పై ఆందోళన కలిగిస్తుంది.

## మోదీ 25ఏళ్ల ప్రజాప్రస్థానం..

- ఆశీర్వాద దీపం.. అక్టోబర్ 17వరకు బీజేపీ బిగ్ ప్లాన్!



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:** గుజరాత్ సీఎంగా, దేశ ప్రధానిగా మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని బీజేపీ ప్రజల్లోకి ఈ విషయాన్ని తీసుకు వెళ్లేందుకు బిగ్ ప్లాన్ చేసింది. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు బీజేపీ ఆధ్వర్యంలో "సేవా సంకల్ప్ అభియాన్ - జన్ సేవా హీ ప్రభు సేవా" పేరిట దేశవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు.అందులో భాగంగా సెప్టెంబర్ 17న సాయంత్రం 7 గంటలకు దేశవ్యాప్తంగా 'ఆశీర్వాద దీపం' పేరిట మోదీ నిండు నూరేళ్లు ప్రజా సేవలో తరలించాలని భగవంతుడిని వేడుకుంటూ దీపాలను వెలిగించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులంతా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదే రోజు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు.సెప్టెంబర్ 17న పగటిపూట దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామన్నారు. అట్లాగే "సేవ-అంకితభావం-25 సంవత్సరాలు", "వికసిత భారతదేశం" అనే అంశాలపై సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 7 వరకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చిత్రలేఖనం, ప్రసంగ పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రధాని మోదీజీ 25 ఏళ్ల ప్రజాసేవను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గ్రామాల్లో వివిధ రూపాల్లో కళా ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. "ఆంగన్ మిలన్ సేవ" పేరుతో సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలను ఘనంగా సన్మానిస్తామని పేర్కొన్నారు. మోదీ పాలనలో ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పులపై లబ్ధిదారుల అభిప్రాయాలను రీల్స్, వీడియోలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తామని స్పష్టం చేశారు. 'సేవా జ్యోతి కలశ యాత్ర - వికసిత భారతదేశ సంకల్పం" పేరుతో మోదీ 25 ఏళ్ల ప్రజాసేవకు క్రుతజ్ఞతలు తెలియజేస్తూ అక్టోబర్ 7న గ్రామాలు, ప్రాంతాల్లో యాత్రలు నిర్వహిస్తామన్నారు. 2047 నాటికి వికసిత భారత్ నిర్మాణం కోసం ప్రజలను ఏకం చేయాలని, వడ్నాగర్ నుండివారణాసి, వారణాసి నుండి వడ్నాగర్ పేరిట పవిత్ర నదుల జలంతో వడ్నాగర్ లోని హటకేశ్వర్ మహాదేవ్ ఆలయంలో, వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ఆలయంలో జలాభిషేకం చేస్తామన్నారు.

## నిర్మాణాత్మక విమర్శలు న్యాయ వ్యవస్థకు అవసరం : సీజేఐ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:** పరీక్షలకు అతీతమని తప్పించుకొంటూ న్యాయ వ్యవస్థ ప్రజా విశ్వాసాన్ని పొందలేదని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. బాధ్యతాయుత సంస్థగా మెలగడానికి న్యాయవ్యవస్థకు నిజాయతీతో కూడిన నిర్మాణాత్మక విమర్శలు అవసరమేనని అభిప్రాయపడ్డారు. సోమవారం ఇక్కడ ఆయన ఆరో రామ్ జర్మలానీ స్మారక ఉపన్యాసాన్ని ఇచ్చారు. పరీక్షలకు, ప్రశ్నలకు, అవసరమైతే విమర్శలకు కూడా కోర్టులు సిద్ధంగా ఉండాలని అన్నారు. 'ప్రజా విశ్వాసం', 'ప్రజల ఆమోదం'...ఈ రెండింటి మధ్య ఎంతో తేడా ఉందని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ప్రజలకు నచ్చిన విధంగా తీర్పులు ఇవ్వడం ద్వారాగానీ, పాపులారిటీ ద్వారాగానీ న్యాయ వ్యవస్థకు చట్టబద్ధత రాదని చెప్పారు. దీనిని 'ప్రజల ఆమోదం' అని అనుకున్నా, అది ప్రజా విశ్వాసం కిందికి రాదని తెలిపారు. కేసులు ఓడిపోయిన వ్యక్తులు కూడా న్యాయ ప్రక్రియ నిజాయతీగా జరిగిందని నమ్మినప్పుడే ప్రజా విశ్వాసాన్ని పొందుతుందని తెలిపారు.

## ఫ్రిజ్ పేలి ఒకే ఇంట్లో నలుగురు మహిళలు సజీవదహనం..



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:** ఫ్రిజ్ అనేది ఒకప్పుడు విలాస వస్తువు.. కానీ ఇప్పుడు నిత్యావసర వస్తువుగా మారిపోయింది. ఫ్యామిలీస్ కాదు బ్యాచిలర్ రూమ్స్ లోనే ఇప్పుడు ఫ్రిజ్ సాధారణం అయిపోయింది. ప్రతి ఇంట్లో ఉండే ఫ్రిజ్ తో ఎంత సుఖం ఉందో.. అంత ప్రమాదం కూడా ఉందని గ్రహించాలి. కర్ణాటకలోని బెలగావి జిల్లాలోని ఓ ఇంట్లో సోమవారం రాత్రి విషాదకరమైన ఘటన జరిగింది. అప్పటి వరకూ గణేషుడి విగ్రహం వద్ద పాటలు, భజనలతో మునిగిపోయిన ఆ కుటుంబంలో ఒక్కసారిగా తీరని విషాదం నెలకొంది. ఇంట్లోని ఫ్రిజ్ పేలి నలుగురు మహిళలు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులు భారతి దామోన్(50), శారద దామోన్(45), గంగా దామోన్(25), ప్రియ దామోన్(24) గా గుర్తించారు. ఇక గాయపడిన మరో ఇద్దరిని గజనాన్ దామోన్(65), రోషన్ దామోన్(21) గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. సెంట్రల్ బస్టాండ్ సమీపంలోని ఛావత్ గల్లీలో దామోన్ కుటుంబం నివసిస్తోంది. అయితే సోమవారం వినాయకచవితి కావడంతో ఇంట్లో వినాయకుడిని పెట్టుకోవాలని ప్లాన్ చేసుకున్నారు. ఇక సోమవారం రాత్రి కూడా అలాగే భోజనం పూర్తయిన తర్వాత ఎప్పటిలాగే ఫ్రిజ్ పక్కన పడుకున్నారు. అయితే అర్ధరాత్రి 2 గంటల 15 నిమిషాలకు భారీ శబ్ధంతో ఏదో పేలినట్లు స్థానికులు గమనించారు. వెంటనే చుట్టుపక్కల వాళ్లు ఇంటి వద్దకు తరలివచ్చారు. అయితే అప్పటికే ఇళ్లు మొత్తం మంటలు వ్యాపించాయి. అతికష్టం మీద గజనాన్, రోషన్ ను బయటకు లాగారు. మిగిలిన నలుగురు మహిళలు సజీవదహనం అయ్యారు. ఇక గాయపడిన ఆ ఇద్దరికీ దాదాపు 60 శాతంకు పైగా గాయాలయ్యాయి. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. అలాగే పేలుడు ధాటికి వారి షెడ్ పూర్తిగా కూలిపోయింది. ఇంట్లోని వస్తువులు, సామాగ్రి మొత్తం కాలిపోయింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు కలచివేస్తున్నాయి. ఫ్రిజ్ పేలడంతోనే ఈ ఘటన జరిగిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే మరోదైనా షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇలా జరిగిందా..? అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇంట్లోని గణేష్ విగ్రహానికి లైట్స్ పెట్టి ఉన్నాయి. దాంతో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ఘటన జరిగిందా.. అని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇక ఇంటి యజమాని గజనాన్ కార్పెంటర్ గా పని చేస్తున్నాడు. మిగతా మహిళలు పని మనుషులుగా చేస్తున్నారు.

# రైతులకు 'రాజన్న ప్రసాదం'గా కోడెల పంపిణీ

**-అర్హులైన సన్న, చిన్నకారు రైతులకు పారదర్శకంగా అందజేత.**

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**

శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు సమర్పించిన కోడెలను సన్న, చిన్నకారు రైతులకు 'రాజన్న ప్రసాదం'గా అందిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం తిప్పాపూర్ గోశాలలో కోడెల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. కోరిన కోరికలు తీర్చే తండ్రిగా భక్తుల విశ్వాసాన్ని పొందిన రాజన్నకు కోడె మొక్కు చెల్లించడం విశిష్ట సంప్రదాయమన్నారు. గతంలో కోడెలను స్వచ్ఛంద సంస్థలకు అందించే సమయంలో పలు ఇబ్బందులు ఎదురయ్యాయని, నిరుపేదలు, సన్న, చిన్నకారు రైతులకు వాటిని అందించాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు . జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అర్హులను ఎంపిక చేసి కోడెలను అందిస్తున్నట్లు తెలిపారు .

రైతులు రాజన్న ప్రసాదంగా భావించి కోడెలను తమ బిడ్డల్లా సంరక్షించాలని, దేవాదాయ, పశుసంవర్ధక శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తారని, కోడెలను అక్రమంగా తరలించడం లేదా ఇతర విధాలుగా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చిన్న కోడెలను దూర ప్రాంతాల నుంచి తరలించడం వల్ల ఒత్తిడి, అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, పాలు మరవని కోడెలను, జెర్సీ జాతి కోడెలను సమర్పించవద్దని, ఎదిగిన, ఆరోగ్యంగా ఉన్న దేశీ కోడెలను మాత్రమే సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.



వేములవాడ పరిధిలో 45 ఎకరాల స్థలాన్ని గుర్తించి అధునాతన గోశాల ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనారోగ్యానికి గురైన కోడెలను ప్రత్యేకంగా ఉంచి వైద్యం అందించేందుకు ఎకరం స్థలాన్ని వినియోగించనున్నమని,దేవస్థానం ఆధ్వర్యంలో ప్రత్యేక వెటర్నరీ వైద్యుడిని నియమించేందుకు ప్రతిపాదనలు పంపినామని అన్నారు .శ్రావణ మాసంలోని ఒక సోమవారం తొలిసారిగా 13 వేలకుపైగా కోడె మొక్కు టికెట్లు విక్రయించగా, వివిధ మొక్కుల టికెట్ల ద్వారా రూ.54 లక్షల ఆదాయం వచ్చినాదని, ఆలయ అభివృద్ధికి ఇప్పటివరకు రూ.250 కోట్లకు పైగా పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. భక్తుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. భక్తులు సమర్పించిన కోడెలను గోశాలలో సంరక్షిస్తూ జిల్లా స్థాయి కమిటీ ద్వారా అర్హులైన రైతులకు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు.భూమి, మేత, నీరు, దాణా అందించే సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు.తీవ్ర అనారోగ్యంతో ఉన్న కోడెలను చివరి దశలో గోశాలలో వదిలివెళ్లకుండా, ముందుగా నిర్వాహకులను సంప్రదించి అధికారికంగా అప్పగించాలని భక్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేశ్, ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీధర్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లుగా మట్టివినాయకుడే..

**- హనుమాన్ యూత్ ప్రత్యేకత**

**-పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా బంధానకల్ యువత**

**బలగం టీవీ, ముస్తాబాద్ :**




ముస్తాబాద్ మండలం బంధానకల్ గ్రామంలోని హనుమాన్ యూత్ యువకులు పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా నిలుస్తున్నారు. గత ఐదేళ్లుగా వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తూ భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

ప్రస్తుత కాలంలో పర్యావరణ పరిరక్షణ అత్యంత అవసరమైన నేపథ్యంలో మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించడం ద్వారా ప్రకృతిని కాపాడాలనే సందేశాన్ని సమాజానికి అందిస్తున్నారు. ఐదేళ్లుగా ఈ సంప్రదాయాన్ని నిరంతరంగా కొనసాగించడం వారి పర్యావరణంపై ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది.భక్తి అనేది కేవలం పూజలకే పరిమితం కాకుండా ప్రకృతిని కాపాడటంలోనూ ఉందనే సందేశాన్ని యువకులు ఆచరణలో చూపిస్తున్నారు. పర్యావరణహితంగా పండుగను నిర్వహిస్తూ గ్రామంలోని ఇతర యువతకు, ప్రజలకు హనుమాన్ యూత్ ఆదర్శంగా నిలుస్తోంది.సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్న హనుమాన్ యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

# దృష్టి లోపాలను తొలిదశలోనే గుర్తించి చికిత్స అందించాలి...




**-డీఎంహెచ్ఓ డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

పాఠశాల విద్యార్థుల్లో దృష్టి లోపాలను తొలిదశలోనే గుర్తించి, అవసరమైన వైద్య సేవలు అందించేందుకు నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ తెలిపారు. మంగళవారం సిరిసిల్లలోని తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థినులకు నేత్ర పరీక్షల నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ నేత్ర పరీక్షలను పరిశీలించి, విద్యార్థుల కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. దృష్టి లోపాలు ఉన్న విద్యార్థులను గుర్తించి, అవసరమైన వారికి తదుపరి వైద్య పరీక్షలు, చికిత్సతో పాటు కళ్లద్దాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పాఠశాల స్థాయిలోనే కంటి సమస్యలను గుర్తించడం ద్వారా భవిష్యత్తులో తీవ్రమైన దృష్టి లోపాలను నివారించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు కంటి ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అంధత్వ నియంత్రణ అధికారి డాక్టర్ నయీమ్ జహా, ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారి డాక్టర్ గౌస్ బాషా, డాక్టర్ ప్రమోద, పాఠశాల ప్రిన్సిపాల్ వురూసా ఫాతిమా, ఆప్టోమెట్రిస్ట్ రాజేందర్, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



# భూముల రీసర్వే కు రైతులు సహకరించాలి

**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట:**

భూముల రీసర్వే కు రైతులు సహకరించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కోరారు..భూముల రీసర్వే ప్రక్రియ తదితర అంశాలపై ఎల్లారెడ్డిపేట మండలం సింగారంలో భూముల రీ సర్వే పై మంగళవారం గ్రామసభ నిర్వహించగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ భూముల వివరాలను క్షేత్ర స్థాయిలో పక్కాగా సేకరించాలని, రోజు వారీగా లక్ష్యం నిర్దేశించుకుని, రీ సర్వే పూర్తి పారదర్శకతతో చేయాలని అధికారులకు సూచించారు.

గ్రామాల్లో సర్వే చేసే ముందు జీపీఓలు, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా ఏ ఏ సర్వే నంబర్ భూముల సమాచారం చేరవేయాలని ఆదేశించారు. గ్రామ సరిహద్దుల రీ సర్వే, ఇతర పనులను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. సర్వే పై ఎలాంటి అపోహలు వద్దని, రైతులు సర్వేకు పూర్తిస్థాయిలో సహకరించాలని తెలిపారు. సమావేశంలో ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, తహసీల్దార్ జ్యోతి, ఆర్ ఐ సాహితి తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండ..

**మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**రూ.25.46 లక్షల చెక్కుల పంపిణీ**

**బలగం టీవీ,ఇల్లంతకుంట:**

పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తోందని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మొత్తం రూ.25,46,000 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లంతకుంట మండలానికి ఇప్పటివరకు 27వసారి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

పేద ప్రజల సంక్షేమం, వైద్య సహాయం, సామాజిక భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసా కల్పిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,



ముస్కానిపేట సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, ఇల్లంతకుంట సర్పంచ్ ఎం.రాజు, పీఏసీఎస్ చైర్మన్ వుట్కూరి వెంకటరమణారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# నిబంధనలకి వ్యతిరేకంగా పని చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

**- బీజేవైయం**

**బలగం టీవీ, ఎల్లారెడ్డి పేట:**

ఎల్లారెడ్డి పెట్ మండల కేంద్రం లో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి ( సూపరిండెంట్ ) కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

గత కొన్ని రోజుల నుంచి మండల కేంద్రంలోని అన్ని పాఠశాలలో పిల్లల పట్ల మరియు వారి తల్లిదండ్రుల నుంచి ఎలాంటి అనుమతి లేక పిల్లల్ని సంస్కృతి సంప్రదాయాల పట్ల మతాల ఆధారంగా వివక్ష చూపుతూ పిల్లలకి చదువుని అందించాల్సిన పాఠశాలలు చిన్నప్పటి నుంచే మతాల ఆధారంగా వారిని వేరు చేయడం పిల్లల మెదడులో మతం అనే ఒక భావన ఇప్పటి నుంచే నింపడం జరుగుతుందని ఈ ప్రవర్తన మానుకోవాలని నిబంధనలకు విరుద్ధంగా యాజమాన్యాలు తీరుని ఖండించి యువమోర్చా నిరసన కార్యక్రమాలు చేస్తే యాజమాన్యాలు దురుసుగా ప్రవర్తిస్తున్నాయని పలుమార్లు ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వాపోయారు. దీని పై దృష్టి సారించాలని ఎల్లారెడ్డి పేట లోని పలు పాఠశాలల్ని సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి ని నాయకులు కోరడం జరిగింది. దాంతో పాటు సూపరిండెంట్ కి వినతి పత్రాన్ని అందజేశారు.. అధికారులు ఇప్పటికైనా స్పందించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా మండల అధ్యక్షులు మెరుగు జితేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మార్పు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# రాచర్ల బొప్పాపూర్‌లో ఒకేరోజు వినాయక నిమజ్జనం



**- యువజన సంఘాల ఏకగ్రీవ నిర్ణయం**

**బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట:**

మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో వినాయక మండపాల నిర్వాహక యువజన సంఘాల సభ్యులతో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సర్పంచ్ ఇల్లేందుల గీతాంజలి, ఉపసర్పంచ్ కొండాపురం వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై చర్చించారు.

గ్రామంలో శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని, అన్ని వినాయక విగ్రహాలను ఒకే రోజు నిమజ్జనం చేయాలని నిర్ణయించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని యువజన సంఘాలు సమన్వయంతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ నిర్ణయానికి అన్ని యువజన సంఘాల సభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించి తీర్మానం చేశారు. అనంతరం తీర్మాన ప్రతిని సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు అందజేశారు. సమావేశంలో వివిధ యువజన సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



# రేపు ప్రతీ తండాలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**బలగం టీవీ, జగిత్యాల**

తెలంగాణలో గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత ఉద్యమ నేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. కేటీఆర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17న రాష్ట్రంలోని ప్రతీ తండాలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జడ్పీ తొలి చైర్‌పర్సన్ దావా వసంత సురేష్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నెరవేరని గిరిజనుల హక్కుల రక్షణతో పాటు, వారి స్వయం పాలన కోసం కేసీఆర్ తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మార్చారని జీవన్ రెడ్డి గుర్తు చేశారు. ఇంద్ర సహాని కేసు ద్వారా 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచకూడదనే నిబంధన ఉన్నప్పటికీ, గిరిజనుల జనాభాకు అనుగుణంగా ధైర్యంగా 10 శాతానికి రిజర్వేషన్లు పెంచారని కొనియాడారు. దీని ఫలితంగానే రాష్ట్రంలో ఏటా 440 మంది గిరిజన విద్యార్థులు వైద్య విద్యలో (ఎంబీబీఎస్) సీట్లు పొందుతున్నారని తెలిపారు. పక్కనున్న ఆంధ్రాలో ఇప్పటికీ 6 శాతమే రిజర్వేషన్ ఉందన్నారు.

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్, స్క్రీన్ ప్లేలోనే దాడులు జరుగుతున్నాయని జీవన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నేరంతో సంబంధం లేకపోయినా అరెస్టు చేసి, విచారణ గదిలోకి కాంగ్రెస్ గుండాలు వెళ్లి కేటీఆర్ పిఏ, పిఏలపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ దాడి పరోక్షంగా కేటీఆర్‌పై చేసిన కుట్రపూరిత దాడియేనని, దాడికి పాల్పడిన వారిపై తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

జగిత్యాల జడ్పీ తొలి చైర్‌పర్సన్ దావా వసంత సురేష్ మాట్లాడుతూ.. కేసీఆర్ గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచేందుకు గురుకులాలు నెలకొల్పి, సంత్ సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించారని తెలిపారు. రేవంత్ రెడ్డి పాలనలో గిరిజన బడ్జెట్ కాగితాలకే పరిమితమైందని, రాష్ట్రంలో గుండా రాజకీయం నడుస్తోందని, రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు వేంకటేశ్వర రావు, కొల్ముల రమణ, దేవేందర్ నాయక్, వొల్లం మల్లేశం, బర్కాం మల్లేశం, జున్ను రాజేందర్, పొనగంటి మహేష్, శీలం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దాచారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మాణం

**బలగం, టీవీ ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలంలోని దాచారం గ్రామంలో దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చుట్టూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి అధ్యక్షతన స్ట్రీట్ కాస్ ఐ,ఏ,ఆర్, ఈ హైదరాబాద్ కాలేజ్ వారు . ఉన్నత పాఠశాల దాచారంనకు ప్రహరీ గోడ నిర్మాణం నకు సుమారు మూడు లక్షల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టారు.వీరు గతంలో కూడా ఇదే పాఠశాలకు హౌస్ డ్రెస్సెస్ పాఠశాల పెయింటింగ్ విద్యార్థుల షూస్ కు సుమారు ఒక లక్ష 80000 ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ రేణుక నాగరాజు, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సేవా దృక్పథం చాలా గొప్పదని అలాంటి గుణాన్ని అలవర్చుకున్నందుకు స్ట్రీట్ కాస్ ఐఏఆర్ఈ విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత విక్రం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల గౌడ్ ఉపాధ్యాయులు




నరేందర్ రెడ్డి శ్రీను ఆనంద్ శ్రీనివాస్ సురేష్ దావీద్ సంజీవ్ శ్రావణ్ మరియు స్ట్రీట్ కాస్ ప్రతినిధులు నవ్య నిరూప్ కావ్య దేవకి మేఘన, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

బలగం టీవీ,వేములవాడ:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి చెందిన తిప్పాపూర్ గోశాలలో కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి చెందిన తిప్పాపూర్ గోశాలలో కోడెల పంపిణీ అనంతరం జిల్లా కలెక్టర్ మంగళవారం ఆవరణ మొత్తం పరిశీలించారు. అన్ని షెడ్లు పరిశీలించి.. ఒక్కో షెడ్లో ఎన్ని కోడెలు ఉంటాయి, వాటికి ఎండు, పచ్చి గడ్డి, దానా పై ఆరా తీశారు. ఆవులు ఎన్ని ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. వాటికి సమయానుసారంగా పశుగ్రాసం, నీరు, దానా ఇవ్వాలని ఆదేశించారు. గోశాల ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. అనారోగ్యం, ఇతర కారణాలతో ఉన్న జీవాలను ప్రత్యేక షెడ్ లో సంరక్షించాలని, వాటికి ప్రత్యేక దానా, వైద్యం అందించాలని ఆదేశించారు.

కోడెల షెడ్లలో ఇంకా కావలసిన కూలర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీధర్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయకుడికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు

**- హాజరైన ఆయా శాఖల జిల్లా అధికారులు..**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

వినాయక చవితి సందర్భంగా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మట్టి వినాయకుడి విగ్రహాన్ని సోమవారం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా వినాయకుడికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, ఏఓ రాంరెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాంచందర్, శ్రీకాంత్, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీవైఎస్ఓ రాందాస్, వేములవాడ తహసీల్దార్ జయంత్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖర్దుంగ్ లా ఛాలెంజ్‌లో ఏఆర్ కానిస్టేబుల్ అనిల్ అద్భుత ప్రతిభ..

**– 72 కి.మీ. అల్ట్రా మారథాన్‌ను 13 గంటల 23 నిమిషాల 54 సెకన్లలో పూర్తి..**

**– మరుసటి రోజు 42.2 కి.మీ. లడఖ్ మారథాన్‌లోనూ సత్తా**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:




లడఖ్‌లో సముద్ర మట్టానికి సుమారు 17,618 అడుగుల ఎత్తులో అత్యంత కఠినమైన వాతావరణ పరిస్థితుల మధ్య నిర్వహించిన ఖర్దుంగ్ లా ఛాలెంజ్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ అనిల్ అద్భుత ప్రతిభ కనబరిచారు. 72 కిలోమీటర్ల అల్ట్రా మారథాన్‌ను 13 గంటల 23 నిమిషాల 54 సెకన్లలో విజయవంతంగా పూర్తి చేశారు.

తీవ్రమైన చలి, ఎత్తైన కొండ ప్రాంతాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ పట్టుదల, ఆత్మవిశ్వాసంతో అనిల్ ఈ పరుగును పూర్తి చేశారు. అంతేకాకుండా మరుసటి రోజే నిర్వహించిన 42.2 కిలోమీటర్ల లడఖ్ మారథాన్‌ను కూడా విజయవంతంగా పూర్తి చేయడం విశేషం.

ప్రజాసేవలో పోలీసు విధులను నిర్వర్తిస్తూనే ప్రతిష్టాత్మక క్రీడా ఈవెంట్లలో పాల్గొని విజయాలు సాధిస్తున్న అనిల్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు. పోలీస్ ఫోర్స్‌లోని యువ సిబ్బందికి అనిల్ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో ప్రావీణ్యం సాధించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ.. ఖర్దుంగ్ లా పర్వత మార్గం నా శారీరక, మానసిక సామర్థ్యాలకు కఠినమైన పరీక్షగా నిలిచింది. ప్రతి అడుగు నా పరిమితులను పరీక్షించినప్పటికీ, నా ఆత్మస్థైర్యాన్ని మాత్రం ఓడించలేకపోయింది. ఎన్ని సవాళ్లు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవాలనే సంకల్పంతో ముందుకు సాగి 72 కి.మీ. పరుగును పూర్తి చేశానని తెలిపారు.



# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి..

**- బైబిల్‌లోని భక్తులు నడిచిన నీతి మార్గంలో యువత నడవాలి..**

**- డాక్టర్ గిద్యోన్**

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు ఆకర్షితులు కాకుండా మంచి మార్గంలో నడవాల్సిన అవసరం ఉందని యువకులకు డాక్టర్ గిద్యోను సూచించారు. యువత దేశానికి, సమాజానికి భవిష్యత్ బలం అని, వారి ఆలోచనలు, ప్రవర్తన సరైన దిశలో ఉంటే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

బైబిల్ గ్రంథంలో దేవుని పట్ల విశ్వాసంతో, నీతిగా జీవించిన భక్తుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దావీదు, యోసేపు, దానియేలు వంటి భక్తులు ఎన్నో కష్టాలు, ప్రలోభాలు ఎదురైనా దేవుని మార్గాన్ని విడిచిపెట్టకుండా విశ్వాసంలో నిలిచారని, వారి జీవితాలు నేటి యువతకు గొప్ప ఆదర్శమని తెలిపారు.

నీతిమంతులకు దేవుడు తోడుగా ఉంటాడు అనే విశ్వాసంతో యువత నిజాయితీ, క్రమశిక్షణ, ప్రేమ, క్షమ, సేవాభావం వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు. చెడు వ్యసనాలు ఆరోగ్యాన్ని, కుటుంబ సంబంధాలను, భవిష్యత్తును నాశనం చేస్తాయని, వాటికి దూరంగా ఉండి విద్య, ఉపాధి, సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక విషయాలపై దృష్టి పెట్టాలని సూచించారు.

అలాగే సత్క్రియలు చేసినప్పుడు మేలు జరుగుతుందని, ఇతరులకు సహాయం చేయడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, సమాజం కోసం మంచి పనులు చేయడం ద్వారా యువతలో బాధ్యతాభావం పెరుగుతుందని పేర్కొన్నారు.

యువత చెడు మార్గాలను విడిచిపెట్టి దేవుని వాక్యాన్ని అనుసరిస్తూ, పెద్దలను గౌరవిస్తూ, మంచి స్నేహాలను ఎంచుకుని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. యువత జీవితంలో మంచి మార్పు వస్తే కుటుంబాల బలపడటమే కాకుండా సమాజం కూడా మంచి మార్గంలో ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు మండల ప్రధాన కార్యదర్శి కులేరి దీప్తి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజేష్, పాస్టర్ ప్రేమ్ కుమార్, దేవయ్య, డానియల్, దేవరాజ్, యోబు, జోనతన్, డేవిడ్, కులేరి కిషోర్ కుమార్ సుమారు 100 మంది పాల్గొన్నారు.



# చేయూత పెన్షన్లపై పకడ్బందీ పరిశీలన

**-అర్హులందరికీ చేయూత అందాలి**

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :

సిరిసిల్ల: చేయూత సామాజిక భద్రత పెన్షన్ల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా, పారదర్శకంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సంబంధిత అధికారులతో పెన్షన్ దరఖాస్తుల పరిశీలనపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ బుధవారం నుంచి ఈ నెల 25వ తేదీ వరకు దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాల ప్రకారం ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. దరఖాస్తుదారుల నివాస స్థితి, సామాజిక–ఆర్థిక పరిస్థితులు, పెన్షన్ కేటగిరీ, ఇతర అర్హత ప్రమాణాలను క్షేత్రస్థాయిలో నిర్ధారించాలన్నారు.

అర్హులైన దరఖాస్తుదారులను స్పష్టంగా గుర్తించడంతో పాటు అనర్హులుగా తేలిన దరఖాస్తులకు కారణాలను చేయూత వెరిఫికేషన్ మొబైల్ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ బాధితులకు సంబంధించిన ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు.

వితంతువులకు భర్త మరణ ధ్రువీకరణ పత్రం, ఒంటరి మహిళలకు గ్రామీణ ప్రాంతాల్లో 30, పట్టణ ప్రాంతాల్లో 35 ఏళ్ల వయసు ప్రమాణాలను పరిశీలించాలని తెలిపారు. గీత కార్మికులకు 50 ఏళ్ల వయసుతో పాటు ఎక్సైజ్ శాఖ ధ్రువీకరణ, సొసైటీ సభ్యత్వం ఉండాలన్నారు. నేత కార్మికులకు 50 ఏళ్ల వయసుతో పాటు హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖ గుర్తింపు పత్రం అవసరమని చెప్పారు.

ఫైలేరియా బాధితులకు వైద్య ఆరోగ్య శాఖ ధ్రువీకరణ, డయాలసిస్ బాధితులకు ఆరోగ్యశ్రీ చికిత్స వివరాలు పరిశీలించాలన్నారు. దివ్యాంగులకు సదరం ద్వారా మంజూరైన కనీసం 40 శాతం వైకల్య ధ్రువీకరణతో కూడిన యూడీఐడీ పత్రం, చెవిటివారికి 51 శాతం వైకల్య ధ్రువీకరణ యూడీఐడీ పత్రం ఉండేలా పరిశీలించాలని సూచించారు.

ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి చేయూత పెన్షన్ ప్రయోజనం అందేలా పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ, ఏడీ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ సంతోష్, డీఎంహెచ్ఓ ఏంజెలా ఆల్ఫ్రెడ్ తదితరులు పాల్గొన్నారు.



**ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు లాభాలు**

ఆయిల్‌పామ్ సాగుతో వచ్చే లాభాలు, ప్రభుత్వం అందించే రాయితీలపై రైతులకు అవగాహన కల్పించి సాగువైపు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆయిల్‌పామ్ సాగు పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 709 ఎకరాలకు బిందుసేద్యానికి అనుమతి లభించగా, 502 ఎకరాల్లో మొక్కలు నాటినట్లు అధికారులు తెలిపారు. ఈ వారంలో 143 టన్నుల దిగుబడి రాగా, రైతుల ఖాతాల్లో రూ.35 లక్షలు జమ అయ్యాయని వెల్లడించారు. ప్రస్తుతం టన్ను ధర రూ.24,025గా ఉందన్నారు.రైతులకు మద్దతు ధర, దిగుబడి, ఆర్థిక ప్రయోజనాలు, ప్రభుత్వ రాయితీలపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఉద్యానవన, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు.

**భూముల రీసర్వే పకడ్బందీగా పూర్తి చేయాలి**

**క్షేత్రస్థాయిలో వివరాల పరిశీలనతో పారదర్శకంగా సర్వే చేపట్టాలి**

సిరిసిల్ల: జిల్లాలో భూముల రీసర్వే ప్రక్రియను రెవెన్యూ, సర్వే అధికారులు సమన్వయంతో పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఇప్పటికే సర్వే పూర్తయిన గ్రామాల రికార్డులను తహసీల్దార్లకు అందజేయాలని, భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వ శాఖల భూముల వివరాలను సంబంధిత శాఖలకు అందించాలని తెలిపారు. క్షేత్రస్థాయి, రికార్డుల పరిశీలన అనంతరం తదుపరి ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు .

రీసర్వేకు అవసరమైన పరికరాలను అందుబాటులో ఉంచడంతోపాటు, అర్హత కలిగిన సర్వేయర్లను నియమించాలని ఆదేశించారు. సమావేశంలో సర్వే, భూముల రికార్డుల సహాయ సంచాలకుడు శ్రీనివాస్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధిపై తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి..



**-ప్రజలకు వాస్తవాలను వివరించాలి..**

**-కాంగ్రెస్‌ను గ్రామస్థాయిలో బలోపేతం చేయాలి..**

**ఈ నెలాఖరులో సిరిసిల్లలో నిర్వహించనున్న సిఎం సభ ను విజయవంతం చేయాలి...**

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

బలగం టీవీ, వేములవాడ :

సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కాంగ్రెస్ శ్రేణులు తిప్పికొట్టాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కోనరావుపేట గ్రామ ఉప సర్పంచ్

ఉప సర్పంచ్ జినుక రేవతి-కరుణాకర్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు కూర బాబు,పదవ వార్డ్ మెంబర్ చందనగిరి శ్రీనివాస్,రజక సంఘం ఉపాధ్యక్షులు పొన్నం పర్శరాములు,జినుక కనుకయ్య,పొన్నం శంకర్,పొన్నం శ్రీను,దండు సురేష్, తైదల శ్రీనివాస్, కాసర్ల దేవయ్య, తేలు రమేష్,శివరాత్రి రాజు, నిజామాబాద్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ చంద్, నజీర్,షేక్ వాహిద్, యూసుఫ్, సలీం, ఇమామ్,అబ్దుల్లా, మహబూబ్, ఇస్లాం, మధార్, జుబేర్, సలీం, సువాని, జాఫర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోనరావుపేట మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. . పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నదని అన్నారు .

కోనరావుపేటతో పాటు మేడిపల్లి, కథలాపూర్, చందుర్తి, రుద్రంగి ప్రాంతాల్లో విద్యా సంస్థల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కోనరావుపేటలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల వంటి విద్యా సంస్థలను ఏర్పాటు చేసిందని అన్నారు .

మూలవాగు, పెద్దవాగులపై వంతెనల నిర్మాణంతో పాటు పలు రహదారులు, వంతెనల అభివృద్ధి పనులు కోట్లాది రూపాయలతో చేపడుతున్నట్లు తెలిపారు. సుమారు రూ.15 కోట్లతో చేపడుతున్న వంతెన పనులను వర్షాకాలంలోనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని,సాగునీటి ప్రాజెక్టులు, కాలువల పనులు పూర్తయితే కోనరావుపేటతో పాటు మరో మూడు మండలాల్లో సుమారు 43 వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని, తద్వారా భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని అన్నారు .ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సామాజిక మాధ్యమాల ద్వారా ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కార్యకర్తలు వాస్తవాలతో తిప్పికొట్టాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల వివరాలను వివరించాలని పిలుపునిచ్చారు.22ఏ భూముల అంశంలోనూ తప్పుడు ప్రచారం చేయొద్దని అన్నారు. పరిమిత భూముల జాబితాలోని కొన్ని భూములు గతంలోనే వివిధ కారణాలతో ఉన్నాయని, న్యాయస్థాన వివాదాలు, పోడు, అటవీ, దేవాదాయ భూములు తదితర అంశాలు ఇందులో ఉన్నాయని, ధరణి సమయంలో జరిగిన భూ లావాదేవీలపై వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువస్తున్నామని పేర్కొన్నారు.

సామాజిక సమానత్వాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవిస్తూ కుల, మత వివక్షకు తావులేకుండా సమాజాన్ని నిర్మించుకోవాలని అన్నారు . ప్రజాప్రతినిధుల పట్ల అవమానకరంగా వ్యవహరించడం, అంటరానితనాన్ని ప్రోత్సహించడం వంటి చర్యలను ఖండించాలన్నారు.ఈ నెలాఖరులో సిరిసిల్లలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభకు కోనరావుపేట మండలం నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేసేందుకు గ్రామాల వారీగా సమన్వయంతో ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# తండాల అభివృద్ధి కేసీఆర్‌తోనే...



**-బంజారా బిడ్డల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో చేసింది..**

**-బంజారా సేవాలాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :

తండాల్లో పర్యటించి గిరిజనుల సమస్యలను తెలుసుకున్న ఉద్యమనాయకుడిగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివాసీ, గిరిజనుల సంక్షేమానికి ఎనలేని సేవలందించారని బంజారా సేవాలాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్ అన్నారు. మంగళవారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గుగులోత్ సురేశ్ మాట్లాడుతూ తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల స్వయం పాలన కలను కేసీఆర్ సాకారం చేశారని అన్నారు.రాష్ట్రంలో 3,146 తండాలు, గూడాలను గ్రామపంచాయతీలుగా మార్చగా, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 33 తండాలు గ్రామపంచాయతీలుగా ఏర్పడ్డాయని,దీంతో బంజారా బిడ్డలు సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లుగా పాలనలో భాగస్వాములయ్యారని అన్నారు.హైదరాబాద్‌లో బంజారా భవన్, ఆదివాసీల కోసం కొమురంభీమ్ భవనాలను నిర్మించడం, పోడు భూములకు పట్టాలు ఇవ్వడం, గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడం, గిరివికాసం ద్వారా బోరుబావులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ప్రతి గిరిజన ప్రాంతాన్ని ఐటీడీఏగా గుర్తిస్తామన్న హామీ, తండాలకు ప్రత్యేక కార్పొరేషన్ నిధులు, విదేశీ విద్య కోసం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మూడు సంవత్సరాల పాలన పూర్తవుతున్నా గిరిజనులకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.రాష్ట్రంలోని 15 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల విజయానికి బంజారా ఓటర్ల పాత్ర కీలకమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి బీఆర్ఎస్ పాలన వరకు గిరిజన మంత్రితో కొనసాగిన ప్రభుత్వాలే ఉన్నాయని, ప్రస్తుత రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో గిరిజన మంత్రికి చోటు లేకపోవడం బాధాకరమన్నారు.గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి పెంచినందుకు సెప్టెంబర్ 17న ప్రతి తండాలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తామని అన్నారు . సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుగులోత్ శ్రీరాంనాయక్, అజ్మీరా తిరుపతినాయక్, దరావత్ కళ్యాణ్, భూక్యా దేవీలాల్, మాలోత్ పుణ్యానాయక్, అజ్మీరా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అఫ్గన్‌పై భారత్ ఘన విజయం.. సిరీస్ కైవసం

## ఏడు వికెట్లతో ఘన విజయం..
## సంజూ శాంసన్ మెరుపు అర్ధశతకం

బలగం టీవీ, హైదరాబాద్

మూడు టీ20ల సిరీస్‌లో అఫ్గనిస్థాన్‌పై భారత్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసి సిరీస్‌ను 2–0తో కైవసం చేసుకుంది. తొలి మ్యాచ్‌లోనూ ఏడు వికెట్ల తేడాతో గెలిచిన టీమిండియా.. రెండో మ్యాచ్‌లోనూ అదే ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. తొలుత అఫ్గనిస్థాన్‌ను 20 ఓవర్లలో 8 వికెట్లకు 159 పరుగులకే పరిమితం చేసిన భారత్.. లక్ష్యాన్ని 14.5 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలో భారత్‌కు ఇది వరుసగా రెండో సిరీస్ విజయం.

160 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ ఆరంభంలోనే అఫ్గాన్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. అభిషేక్ 19 బంతుల్లో రెండు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 39 పరుగులు చేశాడు. ఫామ్ కోసం ఎదురుచూస్తున్న సంజూ శాంసన్ చెలరేగి ఆడాడు. కేవలం 22 బంతుల్లోనే ఏడు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 57 పరుగులు సాధించాడు. సంజూ ఔటైన తర్వాత శ్రేయాస్ అయ్యర్ 11 పరుగులకే వెనుదిరిగాడు. అనంతరం ఇషాన్ కిషన్ 34, తిలక్ వర్మ 15 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చారు.

నితీష్ దెబ్బకు అఫ్గాన్ 159

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గనిస్థాన్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 159 పరుగులు చేసింది. ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ ఖాతా తెరవకుండానే ఔటయ్యాడు. అనంతరం కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్ (37), సెదిఖుల్లా అటల్ (12) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. దర్వేష్ రసూలి 26 పరుగులు చేయగా.. అజ్మతుల్లా ఒమర్జాయ్ 11 పరుగులకే వెనుదిరిగాడు.

చివర్లో సీనియర్ ఆటగాళ్లు మహ్మద్ నబీ, రషీద్ ఖాన్ ధాటిగా ఆడారు. ఏడో వికెట్‌కు 28 బంతుల్లో 48 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. నబీ 20, రషీద్ 28 పరుగులు చేశారు. భారత బౌలర్లలో నితీష్ కుమార్ రెడ్డి మూడు వికెట్లు పడగొట్టగా.. అర్షదీప్ సింగ్ రెండు వికెట్లు తీశాడు. జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్ తలో వికెట్ సాధించారు. సిరీస్‌లో నామమాత్రమైన మూడో టీ20 సెప్టెంబర్ 17న జరగనుంది.





# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో శ్రీ చరణి హిస్టరీ

## మిథాలీ రాజ్ రికార్డు బద్దలు
## 800 రేటింగ్ పాయింట్లు సాధించిన తొలి భారత మహిళగా తెలుగు తేజం అరుదైన ఘనత

బలగం టీవీ, హైదరాబాద్

మహిళల ఆసియా కప్ నెగ్గిన ఉత్సాహంలో ఉన్న భారత మహిళా క్రికెట్ జట్టుకు ఐసీసీ ర్యాంకింగ్స్ రూపంలో మరొక శుభవార్త అందింది. ఈ టోర్నీలో అద్భుత ప్రదర్శన చేసిన తెలుగు తేజం, స్పిన్ బౌలర్ ఎన్. శ్రీ చరణి ఐసీసీ టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో తన అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకోవడమే కాకుండా చారిత్రాత్మక రికార్డును నెలకొల్పింది.

మిథాలీ రాజ్ ఆల్‌టైమ్ రికార్డు క్రాస్:

శ్రీ చరణి ప్రస్తుతం 804 రేటింగ్ పాయింట్లతో ఐసీసీ మహిళల టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానంలో కొనసాగుతోంది. దీని ద్వారా ఐసీసీ మహిళల ర్యాంకింగ్స్‌లో 800 రేటింగ్ పాయింట్లు సాధించిన తొలి భారత మహిళా క్రీడాకారిణిగా ఆమె రికార్డు సృష్టించింది. గతంలో 2011లో భారత మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో సాధించిన 780 రేటింగ్ పాయింట్ల ఆల్‌టైమ్ రికార్డును శ్రీ చరణి తిరగరాసింది.

వరల్డ్ రికార్డ్‌కు చేరువలో శ్రీ చరణి:

మహిళల టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన బౌలర్‌గా నిలిచేందుకు శ్రీ చరణికి సువర్ణ అవకాశం లభించింది. ప్రస్తుతం ఆస్ట్రేలియాకు చెందిన మేగన్ షుట్ (806 పాయింట్లు - 2018) పేరిట ఉన్న ఈ ఆల్‌టైమ్ వరల్డ్ రికార్డును దాటేందుకు ఆమెకు కేవలం 3 పాయింట్లు మాత్రమే కావాలి. సెప్టెంబర్ 18న ఆసియా క్రీడల్లో భాగంగా జపాన్‌తో జరిగే మ్యాచ్‌లో రాణిస్తే శ్రీ చరణి ప్రపంచంలోనే అత్యధిక రేటింగ్ సాధించిన బౌలర్‌గా అవతరిస్తుంది.

ఆసియా కప్‌లో లీడ్ స్పిన్నర్‌గా ధమాకా:

ఆసియా కప్‌లో లెఫ్టార్మ్ స్పిన్నర్ శ్రీ చరణి 5 మ్యాచ్‌లలో కేవలం 3.66 ఎకానమీతో 12 వికెట్లు తీసి భారత విజయాల్లో కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా శ్రీలంకతో జరిగిన ఫైనల్లో 20 పరుగులకే 4 వికెట్లు తీసి లంక వెన్ను విరిచింది.

ర్యాంకింగ్స్‌లో దూసుకెళ్లిన ఇతర భారత ప్లేయర్లు:

దీప్తి శర్మ: టోర్నీలో అత్యధికంగా 14 వికెట్లు తీసిన దీప్తి శర్మ 4 స్థానాలు ఎగబాకి బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో 2వ స్థానానికి చేరుకుంది.

షఫాలీ వర్మ: ఆసియా కప్‌లో 236 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచిన షఫాలీ, బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఒక స్థానం ఎగబాకి 6వ స్థానానికి చేరింది.

నందని శర్మ & ప్రేమ రావత్: పేసర్ నందని శర్మ 10 స్థానాలు ఎగబాకి 94వ స్థానంలో నిలవగా, లెగ్ స్పిన్నర్ ప్రేమ రావత్ ఏకంగా 50 స్థానాలు మెరుగై 96వ స్థానానికి చేరుకుంది.



## పరిస్థితులను ఆస్వాదిస్తేనే మెరుగ్గా రాణించగలం

### భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్

గత మ్యాచ్‌తో పోలిస్తే ఈ మ్యాచ్‌లో సమగ్ర విజయం సాధించాలనే పట్టుదలతో బరిలోకి దిగామని భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్నారు. జట్టు గత రెండు మ్యాచ్‌ల్లో మంచి ప్రదర్శన కనబరిచిందని, ఈ మ్యాచ్‌లో దానికి తగిన ఫలితం లభించిందని పేర్కొన్నారు. కెప్టెన్సీలో ఆరంభంలో ఎదురైన కఠిన పరిస్థితులు బాధించాయని, అయితే ఆటలో ప్రయాణం ఎప్పుడూ ఒడిదుడుకులతోనే సాగుతుందని అన్నారు. సాధ్యమైనంత సమతుల్యతతో వ్యవహరిస్తూ ప్రస్తుత క్షణాన్ని ఆస్వాదించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో జరిగిన విషయాల గురించి ఎక్కువగా ఆలోచించకుండా పరిస్థితులను స్వీకరిస్తే ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయని తెలిపారు.

తదుపరి మ్యాచ్‌లో జట్టులో కొన్ని మార్పులు చేసే అవకాశం ఉందని శ్రేయస్ వెల్లడించారు. ఆటగాళ్లందరూ పిచ్, పరిస్థితులకు అలవాటు పడటంతో పాటు తగినంత ప్రాక్టీస్ పొందేలా చూడాలని భావిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు తుది జట్టులో చోటు దక్కని ఆటగాళ్లకు అవకాశం కల్పించడంతో పాటు జట్టు కూర్పులోనూ స్వల్ప మార్పులు చేయడం మంచిదేనని పేర్కొన్నారు.



## 200కు పైగా పరుగులు సాధించేలా ఆడాలి

### ఆఫ్ఘనిస్తాన్ జట్టు కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్

భారత్ వంటి అగ్రశ్రేణి జట్టును ఓడించాలంటే తమ బ్యాటింగ్‌లో మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని ఆఫ్ఘనిస్తాన్ జట్టు కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్ అన్నారు. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ తాము ఆశించిన స్థాయిలో ఆడలేకపోయామని, ముఖ్యంగా పవర్‌ప్లేలో సరైన వేగాన్ని అందుకోలేకపోయామని పేర్కొన్నారు.

తొలి మ్యాచ్ తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో 150–160 పరుగుల స్థాయి నుంచి 200కుపైగా పరుగులు సాధించేలా ఎలా మెరుగుపడాలన్న దానిపై చర్చించామని జద్రాన్ తెలిపారు. పవర్‌ప్లేలో 60 పరుగులు మాత్రమే వచ్చినా సరైన ఉద్దేశంతో ఆడితే ఇబ్బంది లేదని, అయితే 200కుపైగా స్కోరు సాధించాలనే దృక్పథంతో బరిలోకి దిగాల్సి ఉంటుందని అన్నారు.

పవర్‌ప్లేలో భారత బౌలర్లు తమపై ఒత్తిడి పెంచారని, వారి బౌలింగ్‌ను అభినందిస్తున్నానని చెప్పారు. ఆ విభాగంలో లోపాలను సరిదిద్దుకునేందుకు ప్రయత్నిస్తామని, అంతర్జాతీయ క్రికెట్‌లో అగ్రశ్రేణి జట్లను సవాల్ చేయాలంటే ఈ అంశంలో తప్పక మెరుగుపడాలని పేర్కొన్నారు.

ఈ ఏడాది తమకు ఇది రెండో మ్యాచ్ మాత్రమేనని, ఎక్కువగా మ్యాచ్‌లు ఆడే అవకాశం లభించలేదని జద్రాన్ తెలిపారు. మ్యాచ్‌ల అనుభవం పెరిగే కొద్దీ తమ లోపాలను సరిదిద్దుకుని అగ్రశ్రేణి జట్లను దీటుగా ఎదుర్కొంటామని ధీమా వ్యక్తం చేశారు.

# వన్డేల్లో సచిన్ రికార్డును అధిగమించిన బ్రెండన్ టేలర్





బలగం టీవీ, హైదరాబాద్

అంతర్జాతీయ క్రికెట్‌లో భారత దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న మరో రికార్డు కనుమరుగైంది. వన్డేల్లో అత్యధిక సంవత్సరాల కెరీర్ కొనసాగించిన ఆటగాడిగా జింబాబ్వే వెటరన్ బ్రెండన్ టేలర్ సచిన్‌ను అధిగమించాడు. వన్డేల్లో సచిన్ 22 ఏళ్ల 91 రోజుల పాటు కొనసాగగా.. టేలర్ 22 ఏళ్ల 148 రోజుల కెరీర్‌తో అగ్రస్థానానికి చేరాడు.

టేలర్ 2004 ఏప్రిల్ 20న వన్డేల్లో అరంగేట్రం చేశాడు. అనంతరం జింబాబ్వే జట్టుకు సుదీర్ఘకాలం ప్రాతినిధ్యం వహించాడు. 2011 ప్రపంచకప్ తర్వాత జింబాబ్వే కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన టేలర్ 2015 వరకు సారథిగా కొనసాగాడు. 2021లో క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ఆయన.. కొంతకాలం తర్వాత మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగుతున్న టేలర్ వచ్చే వన్డే ప్రపంచకప్‌లోనూ ఆడాలనే లక్ష్యంతో ఉన్నాడు.

వ్యక్తిగత జీవితంలో ఎదురైన సమస్యల కారణంగా క్రికెట్‌కు దూరమైన టేలర్.. పునరావాస కేంద్రంలో చికిత్స తీసుకున్నాడు. అనంతరం సాధారణ జీవితానికి తిరిగి వచ్చి ఇంటి వద్ద యువ క్రికెటర్లకు శిక్షణ ఇవ్వడం ప్రారంభించాడు. ప్రస్తుతం జింబాబ్వే తరఫున ఆడుతున్న సీన్ విలియమ్స్, సికందర్ రజాలను తనకు స్ఫూర్తిగా పేర్కొన్నాడు.

కాగా, వన్డేల్లో సుదీర్ఘ కెరీర్ కొనసాగించిన ఆటగాళ్ల జాబితాలో శ్రీలంక మాజీ ఆటగాడు సనత్ జయసూర్య 21 ఏళ్ల 184 రోజుల కెరీర్‌తో మూడో స్థానంలో ఉన్నాడు. ఇప్పటికే వన్డేల్లో అత్యధిక శతకాల రికార్డును విరాట్ కోహ్లీ సచిన్ నుంచి అందుకోగా.. టెస్టుల్లో అత్యధిక అర్ధశతకాల రికార్డును జో రూట్ అధిగమించాడు.



# బీసీసీఐకి సునీల్ గవాస్కర్ కీలక సూచన

## విస్తృత సీఏసీ ఏర్పాటుపై ప్రతిపాదన
## సచిన్, గంగూలీ, ద్రవిడ్ వంటి దిగ్గజాల సేవలు వాడుకోవాలని పిలుపు



బలగం టీవీ, ముంబై

భారత క్రికెట్ నియంత్రణ మండలి (BCCI) పాలన, నిర్ణయాధికారాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ప్రతిపాదించారు. క్రికెట్ అడ్వైజరీ కమిటీ (CAC) పరిధిని విస్తరించి, దేశంలో లభ్యమయ్యే దిగ్గజ మాజీ ఆటగాళ్ల అనుభవాన్ని భారత క్రికెట్ శ్రేయస్సు కోసం వినియోగించుకోవాలని ఆయన బీసీసీఐకి సూచించారు.

దులీప్ ట్రోఫీ ఫైనల్ తీరుపై అసంతృప్తి:

ఇటీవల ముగిసిన దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో ఇషాన్ కిషన్ నాయకత్వంలోని ఈస్ట్ జోన్ జట్టు మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం ఆధారంగా ట్రోఫీని కైవసం చేసుకున్న తీరుపై గవాస్కర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. భారీ ఆధిక్యం సాధించినప్పటికీ, మ్యాచ్‌ను త్వరగా ముగించకుండా రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ కొనసాగించడం మ్యాచ్‌పై ఆసక్తిని తగ్గించిందని ఆయన వ్యాఖ్యానించారు.

సీఏసీ పరిధి పెంపు - దిగ్గజాలకు చోటు:

ప్రస్తుతం బీసీసీఐలో కేవలం సెలక్షన్ కమిటీ, సీఏసీ మాత్రమే క్రియాశీలకంగా ఉన్నాయని గవాస్కర్ తన మిడ్‌డే కాలమ్‌లో పేర్కొన్నారు. "కేవలం హెడ్ కోచ్, సెలెక్టర్లను ఎంపిక చేయడానికే పరిమితం కాకుండా.. దేశవాళీ, అంతర్జాతీయ షెడ్యూళ్లు, ఇతర ముఖ్యాంశాలపై నిర్ణయాలు తీసుకునేలా సీఏసీ పరిధిని విస్తరించాల్సిన సమయం వచ్చింది" అని అభిప్రాయపడ్డారు.

సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, సౌరవ్ గంగూలీ, రవిశాస్త్రి, అనిల్ కుంబ్లే, హర్భజన్ సింగ్, వీరేంద్ర సెహ్వాగ్ వంటి అత్యంత అనుభవజ్ఞులైన మాజీ ఆటగాళ్లను ఈ కమిటీలోకి తీసుకోవాలని సూచించారు. బీసీసీఐ అధ్యక్షుడు, కార్యదర్శితో పాటు ఈ దిగ్గజాల కమిటీ.. భారత జట్టు కోచ్, కెప్టెన్, ఎన్సీఏ (NCA) హెడ్‌లతో చర్చలు జరిపితే భారత క్రికెట్ మరింత వేగంగా ముందడుగు వేస్తుందన్నారు. మహిళల క్రికెట్‌కు కూడా ఇదే రీతిలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని గవాస్కర్ బీసీసీఐకి విజ్ఞప్తి చేశారు.



## నేను యంత్రాన్ని కాదు.. రోబోను కాదు

### సంజూ శాంసన్

బలగం టీవీ, హైదరాబాద్

తనపై వచ్చే విమర్శలు, బయట నుంచి వచ్చే మాటలు కొంత బాధిస్తాయని, తాను యంత్రాన్ని కానని భారత ఓపెనర్ సంజూ శాంసన్ అన్నారు. అయితే అనుభవంతో వాటిని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకున్నానని తెలిపారు. అఫ్గానిస్థాన్‌తో రెండో టీ20లో 22 బంతుల్లో 57 పరుగుల విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

“బయటి మాటలను పట్టించుకోకుండా ఉండేందుకు ప్రయత్నిస్తా. కానీ కొన్నిసార్లు అవి నా దృష్టికి వస్తాయి. కొన్ని వ్యాఖ్యలు బాధిస్తాయి. నేను యంత్రాన్ని కాదు.. రోబోను కాదు. సహజంగానే కొంత ప్రభావితమవుతాను. అయితే నాతో నేను మాట్లాడుకుని, నేను ఎవరో.. ఏం చేయాలో గుర్తు చేసుకుంటాను” అని శాంసన్ అన్నారు.

భారత క్రికెటర్లపై బయట నుంచి వచ్చే ఒత్తిడి తప్పదని, అయితే తమ ఆలోచనా విధానంపై స్పష్టత ఉండాలని చెప్పారు. ఎలా సిద్ధం కావాలి, ఎలా ఆడాలి అనే విషయంలో స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు. విమర్శలను పట్టించుకుంటే ప్రతి బంతిని కొట్టే ముందు పదిసార్లు ఆలోచించాల్సి వస్తుందని, అలా అయితే తనలాంటి ఇన్నింగ్స్ ఆడలేనని పేర్కొన్నారు.

తన ఓపెనింగ్ స్థానానికి 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ నుంచి పోటీ ఎదురవుతున్న నేపథ్యంలో శాంసన్ కీలక వ్యాఖ్యలు చేశారు. “భారత జట్టును నడిపించడం అంత సులభం కాదు. 15 ఏళ్ల కుర్రాడు 700–800 పరుగులు చేశాడు. టోర్నీకి ముందే అద్భుతంగా రాణించాడు. నేను రెండు, మూడు మ్యాచ్‌ల్లో సరిగ్గా ఆడలేదు. అతను ఫామ్‌లో ఉన్నాడు. జట్టును గెలిపించాలని కోరుకున్నాడు. అందుకే అతడికి అవకాశం ఇవ్వాలనుకోవడం నాయకత్వ పరంగా అర్థం చేసుకోదగిన నిర్ణయమే” అని అన్నారు.తాను కూడా కెప్టెన్‌గా ఉన్నప్పుడు ఎన్నో కఠిన నిర్ణయాలు తీసుకున్నానని, అందుకే నాయకత్వ బృందం తీసుకున్న నిర్ణయాలను అర్థం చేసుకోగలనని తెలిపారు. జట్టులో సమర్థవంతమైన సమాచార మార్పిడి ఎంతో ముఖ్యమని, సిరీస్ మధ్యలోనూ, సిరీస్‌కు ముందూ ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ తనతో మాట్లాడారని వెల్లడించారు.అందరికీ నచ్చే నిర్ణయాలు తీసుకోవడం సులభమని, కానీ జట్టు ప్రయోజనాలను ముందుంచి కఠిన నిర్ణయాలు తీసుకోవడం అంత సులభం కాదని శాంసన్ అన్నారు. జట్టు ప్రయోజనాల కోసం అలాంటి నిర్ణయాలు తీసుకుంటున్న నాయకత్వ బృందానికి కచ్చితంగా ప్రశంసలు దక్కాలని పేర్కొన్నారు.

## ఆఫ్రికాలో తొలిసారి ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్

బలగం టీవీ, హైదరాబాద్

ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ తొలిసారి ఆఫ్రికా ఖండంలో జరగనుంది. 2029 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు కెన్యా రాజధాని నైరోబీ ఆతిథ్యం ఇవ్వనుంది. హంగేరిలో జరిగిన సమావేశం అనంతరం ప్రపంచ అథ్లెటిక్స్ అధ్యక్షుడు సెబాస్టియన్ కో ఈ విషయాన్ని ప్రకటించారు.

“ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌ను తొలిసారి ఆఫ్రికాకు తీసుకెళ్లడం చారిత్రక ఘట్టం. అథ్లెటిక్స్ కెన్యా సంస్కృతిలో భాగమైపోయింది” అని కో పేర్కొన్నారు. దూర పరుగుల్లో కెన్యా అగ్రశ్రేణి దేశంగా కొనసాగుతోంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకాల పట్టికలో అమెరికా తర్వాత కెన్యా రెండో స్థానంలో ఉంది.

నైరోబీ సముద్ర మట్టానికి అధిక ఎత్తులో ఉన్న నగరం కావడంతో అక్కడ జరిగే పోటీల్లో కొత్త రికార్డులు నమోదయ్యే అవకాశముందని నిర్వాహకులు భావిస్తున్నారు. తక్కువ సాంద్రత కలిగిన గాలి పరుగుల సమయంలో ప్రతిఘటనను తగ్గించినప్పటికీ, అథ్లెట్లు అక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు కొంత సమయం పట్టే అవకాశం




ఉంది. వచ్చే ఏడాది ఆఫ్రికా దేశాల ఫుట్‌బాల్ కప్‌కు ఉపయోగించేందుకు ఇప్పటికే అభివృద్ధి చేస్తున్న స్టేడియంలో ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీలు జరగనున్నాయి.

కాగా, 2031 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు జర్మనీలోని మ్యూనిచ్ ఆతిథ్యం ఇవ్వనుంది. 22 ఏళ్ల తర్వాత ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ జర్మనీకి తిరిగి రానుంది. 2029 ఆతిథ్యం కోసం లండన్, రోమ్ కూడా పోటీ పడినప్పటికీ నైరోబీకి అవకాశం దక్కింది.అయితే కెన్యాలో అథ్లెట్లపై ఉన్న డోపింగ్ ఆరోపణల నేపథ్యంలో ఈ ప్రపంచ ఛాంపియన్‌షిప్ నిర్వహణపై అదనపు దృష్టి ఉండే అవకాశం ఉంది. ఇప్పటికే పలువురు కెన్యా అథ్లెట్లు డోపింగ్ నిబంధనలు ఉల్లంఘించినందుకు నిషేధానికి గురయ్యారు. మారథాన్ ప్రపంచ రికార్డు మాజీ విజేత రూత్ చెప్న్‌గెటిచ్ కూడా మూడేళ్ల నిషేధాన్ని ఎదుర్కొంటున్నారు.వచ్చే ఏడాది ప్రపంచ ఛాంపియన్‌షిప్ చైనాలోని బీజింగ్‌లో జరగనుంది. పది రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో అన్ని విభాగాల్లో పోటీలు ఉంటాయి. ఇటీవల బుడాపెస్ట్‌లో జరిగిన మూడు రోజుల ‘అల్టిమేట్ ఛాంపియన్‌షిప్’కు భిన్నంగా సంప్రదాయ ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఫార్మాట్‌లో పురుషుల ట్రిపుల్ జంప్, షాట్‌పుట్, నడక, మారథాన్ వంటి అన్ని విభాగాలూ నిర్వహించనున్నారు. 2028 అల్టిమేట్ ఛాంపియన్‌షిప్ వేదిక ఇంకా ఖరారు కాలేదని, ఆతిథ్యం కోసం పలు దేశాల నుంచి ఆసక్తి వ్యక్తమవుతోందని సెబాస్టియన్ కో తెలిపారు.

# వన్డేల్లో మ్యాట్ రెన్‌షా తొలి శతకం

## జింబాబ్వేపై సెంచరీతో మెరుపులు
## ఒత్తిడిలోనూ విధ్వంసకర బ్యాటింగ్.. ఆస్ట్రేలియాకు భారీ స్కోరు

బలగం టీవీ, హరారే



ఇటీవల బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో నిరాశపరిచిన ఆస్ట్రేలియా యువ బ్యాటర్ మ్యాట్ రెన్‌షా వన్డేల్లో తన బ్యాట్‌కు పనిచెప్పాడు. మంగళవారం హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో జింబాబ్వేతో జరిగిన తొలి వన్డేలో ఆకాశమే హద్దుగా చెలరేగిపోతూ తన వన్డే కెరీర్‌లో తొలి సెంచరీ సాధించాడు.

కష్టాల్లో జట్టు.. ఆదుకున్న రెన్‌షా:

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 107 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి జట్టు తీవ్ర ఒత్తిడిలో ఉన్న సమయంలో, 18వ ఓవర్లో ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు ఈ లెఫ్ట్ హ్యాండర్. క్రీజులోకి వచ్చిన క్షణం నుంచే జింబాబ్వే బౌలర్లపై విరుచుకుపడుతూ స్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు.

ఫోర్లు, సిక్సర్ల వర్షం:

ఆతిథ్య బౌలర్లను ఎడాపెడా ఉతికేస్తూ 94 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్ల సహాయంతో 109 పరుగులు సాధించాడు. బ్రాడ్ ఎవాన్స్ వేసిన ఓవర్లో సింగిల్ తీసి వన్డేల్లో తన మొదటి శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. లోయర్ ఆర్డర్‌లో అలెక్స్ క్యారీ, ఓలీ పీకేలతో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పడంతో ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 294 పరుగుల భారీ స్కోరు సాధించింది.

ఫినిషర్ లభించినట్లేనా?:

వచ్చే ఏడాది జరగనున్న వన్డే ప్రపంచకప్ సన్నాహకాల్లో ఉన్న ఆస్ట్రేలియాకు, ఆరో స్థానంలో వచ్చి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసే సామర్థ్యం ఉన్న రెన్‌షా దొరకడం పెద్ద ఊరటనిస్తోంది. ఈ మెరుపు సెంచరీతో అతడు వన్డే జట్టులో తన స్థానాన్ని ఎంతవరకు పదిలం చేసుకుంటాడో వేచి చూడాల్సి ఉంది.